





# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 17-2-2026 పేజీ :12





## రసవత్తరంగా బల్దియా
# రాజకీయం

మారిన సమీ కరణాలు ఫలించిన వ్యూహాత్మక ఎత్తులు

పార్టీల మధ్య అనైతిక పొత్తులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని మున్సిపల్ చైర్మన్, వైస్ చై ర్మన్ ఎన్నికలు

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి)

బల్దియా రాజకీయాలు రస వ త్తరంగా మారాయి. అందరి అంచనాలు తారు మారయ్యా యి. ఒకటి ఊహించుకుంటే మరొకటి జరిగింది. కొన్నిచోట్ల అదృష్టం స్వతంత్ర అభ్యర్థుల తలుపు తట్టింది. స్వతంత్ర అ భ్యర్థులు చైర్మన్ పీఠాలను కైవ సం చేసుకొని బలమున్న పార్టీ లకు షాక్ ఇచ్చారు. పలు ము న్సిపాలిటీలో కోరం లేక ఎన్నిక లు వాయిదా పడగా మిగతా చోట్ల ఉత్కంఠ భరితంగా చైర్మ న్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరి గాయి.

### అదిలాబాద్ పీఠంపై స్వతంత్ర అభ్యర్థి అనూష

అదిలాబాద్ మున్సిపాలిటీలో క్యాంపు రాజకీయాలు చివరి క్షణం వరకు ఉత్కంఠరేపాయి. ముగ్గురు ఇండిపెండెంట్ ల మద్దతుతో చైర్మన్ పీఠం దక్కిం చు కుంటామని ధీమాతో ఉ న్న బిజెపి పార్టీకి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు కలిసి గండి కొట్టాయి. మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి 45 వ వార్డు సభ్యురాలు బండారి అనూష పేరు కాంగ్రెస్ పార్టీ అ భ్యర్థి ప్రతిపాదించగా బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు పలకడం తో మ్యాజిక్ ఫిగర్ 27 ఓట్ల తో చైర్ పర్సన్ గా ఎన్నికయ్యా రు. వైస్ చైర్మన్ గా 44వ వార్డు ఎంఐఎం అభ్యర్థి మహమ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు. అత్య ధిక స్థానాలు కైవసం చేసుకు న్న బిజెపి ఇక మున్సిపల్ పీ ఠం దక్కించుకుంటుందని అం ద రూ ఊహించారు.



కానీ అ నూహ్యరీతిలో స్వతంత్ర అ భ్యర్థికి దక్కడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది.

13

## రాబరీ కేసులో ఇద్దరు నింది తులు
# అరెస్ట్, రిమాండ్

- ఆదిలాబాద్ పట్టణం మార్కె ట్ యార్డ్ వద్ద ఘటన
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- రాబరీ చేసిన సెల్ ఫోన్, బైక్ తిరిగి స్వాధీనం
- ప్రధాన నిందితునిపై ఇదివరకే ఇలాంటి నేరాల కేసులు నమోదు
- టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు

14

# బిజెపి నాయకుల ఆశలు వమ్ము చేసిన పాయల శంకర్

అదిలాబాద్ బల్దియాను రేవం త్ రెడ్డికి తాకట్టు పెట్టాడు

ఇతరుల ఎదుగుదలను ఓర్వ లేకే ఆదిలాబాద్ చైర్మన్ గిరిని వదిలేశాడు

ఎమ్మెల్యే పాయల శంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చీకటి ఒప్పందం

చైర్మన్ గిరి కోసం నాయకుల వద్ద డబ్బులు తీసుకున్న పా యల శంకర్

14

# ప్రమాణ స్వీకారంతో నూతన ఉత్సాహం

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల నగర పాలక సంస్థ పాలకవర్గం కొలువుదీరడంతో నగర ప్రజల్లో కొత్త ఆశలు,నూతన ఉత్సాహం కనిపిస్తోంది.నేడు నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్‌గా తూముల నరేష్,15వ డివిజన్ కార్పొరేటర్‌గా చింతపండు శ్రీనివాస్,16వ డివిజన్ కార్పొరేటర్‌గా బియ్యాల త్రివేణి,51వ డివిజన్ కార్పొరేటర్ గా నీలి స్వప్న ప్రమాణ స్వీకారంలో భాగంగా ఆర్డీవో వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈసందర్భంగా స్థానిక ప్రజలు,పార్టీ నాయకులు,సామాజిక ప్రతినిధులు పాల్గొని నూతన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.తమ డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధి,తాగునీరు,పారిశుద్ధ్యం, రహదారుల మెరుగుదల,వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం అందించేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.కొత్త పాలకవర్గం



సమిష్టిగా పనిచేస్తే మంచిర్యాల నగరం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు కూడా కొత్త నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ,తమ ప్రాంతాల అభివృద్ధికి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ప్రజల ఆశలకు అనుగుణంగా నూతన కార్పొరేటర్లు పనిచేస్తే మంచిర్యాల నగరం శుభ్రమైన,సౌకర్యవంతమైన,అభివృద్ధి చెందిన నగరంగా రూపుదిద్దుకుంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తూ,అభివృద్ధి పథంలో నగరాన్ని ముందుకు నడిపిస్తారని ప్రజలు అందరూ ఆశిస్తున్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ హస్తగతం

- ప్రశాంత వాతావరణంలో అటహాసంగా ప్రమాణ స్వీకారం
- మేయర్‌గా ధర్ని మధుకర్
- డిప్యూటీ మేయర్‌గా సల్ల రమ్య ఏకగ్రీవ ఎంపి

**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కొత్తగా ఏర్పాటున మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో సోమవారం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీకి పూర్తి ఆధిక్యం లభించగా, మేయర్‌గా ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్‌గా సల్ల రమ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్యాంపు నుంచి రెండు బస్సుల్లో కార్పొరేటర్లు ఉదయం 11 గంటల ప్రాంతంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి, మంచిర్యాల ఏసీపీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు కల్పించారు. కార్పొరేటర్లు బస్సుల నుంచి దిగగానే నేరుగా సమావేశ మందిరంలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. పత్రికా విలేకరులు, సంబంధిత మున్సిపల్ అధికారులు తప్ప ఇతరులకు అనుమతి ఇవ్వలేదు.

**అక్షర క్రమంలో ప్రమాణ స్వీకారం......**

ఆర్డీవో శ్రీనివాస్ రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేయించారు. నిబంధనల మేరకు పేర్ల అక్షరక్రమం ప్రకారం 'అ' అక్షరం నుంచి చివరి అక్షరం వరకు 60 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లతో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల అధికారి గంగాధర్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరయ్యారు. అక్షరక్రమం ప్రకారం ముందుగా కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన అగల్ డ్యూటీ రాణితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అదే క్రమంలో జనసేన పార్టీ నుంచి గెలిచిన అగ్గు సాగర్ ఇలా అక్షర క్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన నీలి స్వప్న, పత్తి ప్రకృతి ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేయగా, బీజేపీ నుంచి గెలిచిన గాజుల ముఖేష్ గౌడ్ కూడా ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ కార్పొరేటర్లు "జై కాంగ్రెస్ జై పీఎస్ఆర్ (ప్రేమ్ సాగర్ రావు)" నినాదాలు చేయగా, బీజేపీ



కార్పొరేటర్లు "భారతమాతకి జై" అంటూ నినదించారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంపై, భగవంతునిపై ప్రమాణం చేశారు. పార్టీ వారీగా కార్పొరేటర్ల సంఖ్య నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లలో కాంగ్రెస్ నుంచి 44 మంది, బీజేపీ నుంచి 5 మంది, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి 2 మంది, జనసేన నుంచి ఒకరు ఎన్నికయ్యారు.

**మేయర్‌డిప్యూటీ మేయర్ ఎంపికపై ఉత్కంఠ...**

కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం జరుగుతున్న సమయంలో ఎక్స్‌అఫీషియో సభ్యుడైన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సమావేశానికి చేరుకునే వరకు మేయర్, డిప్యూటీ మేయర్ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. ఆయన సమావేశానికి వచ్చిన అనంతరం మేయర్‌గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్‌గా చల్ల రమ్యలను ప్రతిపాదించారు. వీరి నామినేషన్లను పెంట రజిత, పుట్ట యశోద, బియ్యాల శ్రీవాణి, తుమ్మల నరేష్, సుధమల్ల హరికృష్ణ తదితరులు బలపరిచారు. ఇతర నామినేషన్లు రాకపోవడంతో వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీవో శ్రీనివాస్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్‌లతో మరోసారి రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం సజావుగా పూర్తికావడంలో సహకరించిన కార్పొరేటర్లు, అధికారులు, పోలీసు సిబ్బందికి ఆర్డీవో శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలపై బీజేపీ కార్పొరేటర్ వినతిపత్రం

- ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్, మేయర్‌కు వినతి

**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ పార్టీ తరపున మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు, మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్‌కు, మేయర్‌కు కూడా బీజేపీ తరపున వినతిపత్రం సమర్పించారు. నగరంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో తీవ్ర సమస్యలు నెలకొన్నాయని, ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై ప్రవహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో తెలిపారు. పలు డివిజన్లలో రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో పాటు వీధి దీపాలు పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేట్ సభ్యుడు, బీజేపీ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్‌తో పాటు 12వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజ్, 58వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల అనిత, 6వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత, 5వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వర్లు పాల్గొని వినతిపత్రంపై సంతకాలు చేసి సమర్పించారు.

# హెల్త్ ఎడ్యుకేషన్ కల్పించడంలో హెల్త్ ఎడ్యుకేషన్ , మీడియా ఆఫీసర్లు ముందుండాలి

**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో అవగాహన కార్యక్రమాల కోసం హెల్త్ ఎడ్యుకేషన్ కల్పించడంలో హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్లు ముందుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ద్వారా రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్‌కు చెందిన డైరీలను క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ, అదే విధంగా అన్ని కార్యక్రమాలు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మరియు జిల్లాలో జరుగుతున్న మీటింగ్లలో హెల్త్ ఎడ్యుకేటర్లు జిల్లా మాస్ మీడియా తరపున పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించాలన్నరు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆఫీస్ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి మరియు సిహెచ్ ఓలు నాందేవ్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ అల్లాడి శ్రీనివాస్ పద్మ డి పి హెచ్ ఎన్ మరియు సుమన్ సురేందర్ దామోదర్ మరియు జిల్లా మాస్ మీడియా అధికా రి బుక్కా వెంకటేశ్వర్ పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశానుసారము జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు



# ఎస్సీ సామాజిక వర్గం తీవ్ర అసంతృప్తి

**మంచిర్యాల రూరల్ ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కొత్త పాలకవర్గం కొలువుదీరిన వేళ రాజకీయ సమీకరణలు,సామాజిక సమతుల్యత,ప్రాథమిక ప్రాతినిధ్యం న్యాయం వంటి అంశాలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి.ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత లభించలేదనే భావన స్థానికంగా అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఎస్సీ వర్గానికి దక్కని అవకాశాలు మేయర్ పదవిని బీసీ జనరల్ కేటగిరీకి కేటాయిస్తూ, మున్నూరుకాపు వర్గానికి చెందిన 32వ డివిజన్ కార్పొరేటర్ దర్ని మధుకర్‌కు బాధ్యతలు పార్టీ కట్టబెట్టింది .డిప్యూటీ మేయర్ పదవిని కూడా బీసీ వర్గానికి చెందిన 54వ డివిజన్ కార్పొరేటర్ సల్ల రమ్య (మేదరి వర్గం)కు ఇవ్వడం వల్ల,కార్పొరేషన్‌లో గెలుపొందిన ఎస్సీ సామాజిక వర్గం కార్పొరేటర్లు ఉన్నప్పటికీ వారికి నాయకత్వ స్థాయిలో ప్రాతినిధ్యం దక్కలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



**అసంతృప్తికి కారణాలేమిటి?**

ఎస్సీ వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో గెలిచినప్పటికీ, పాలనలో కీలక పదవులు ఇవ్వకపోవడం వల్ల రాజకీయ ప్రాతినిధ్యం అసమానంగా మారిందనే భావన సామాజిక న్యాయం గురించి చెప్పే వాగ్దానాలపై అనుమానాలు బడుగు బలహీన వర్గాల సాధికారతపై ప్రశ్నలు స్థానిక సామాజిక వర్గాల అభిప్రాయం ప్రకారం,కనీసం డిప్యూటీ మేయర్ పదవి అయినా ఎస్సీ వర్గానికి కేటాయించి ఉంటే సమతుల్యతకు సంకేతంగా ఉండేదని ప్రజలు భావిస్తున్నారు.

**కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు వర్సస్ వాస్తవం**

బడుగు బలహీన వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తామని పార్టీ తరచుగా ప్రకటిస్తుంటుంది.అయితే ప్రస్తుత నిర్ణయాలు రాజకీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చాయా?సామాజిక న్యాయాన్ని పక్కన పెట్టాయా? అనే చర్చకు దారితీశాయి.సామాజిక సమతుల్యత అవసరమా? రాజకీయ వ్యూహమా? స్థానిక పాలనలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండటం ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుంది. ముఖ్యంగా ఎస్సీ వర్గానికి నాయకత్వ స్థాయి బాధ్యతలు ఇవ్వడం విశ్వాసాన్ని పెంచుతుంది.సామాజిక సమానత్వాన్ని ప్రతిబింబిస్తుంది

**రాజకీయ సమగ్రతను బలోపేతం చేస్తుంది**

మంచిర్యాల కార్పొరేషన్‌లో తాజా నియామకాలతో ఉద్భవించినఅసంతృప్తి,కేవలం ఒక పదవి కేటాయింపు వివాదం మాత్రమే కాదు. ఇది సామాజిక న్యాయం, సామాజిక సమతుల్యత, మరియు ప్రతినిధిత్వ సమగ్రతపై జరుగుతున్న పెద్ద చర్చలో భాగం.భవిష్యత్తులో నాయకత్వ అవకాశాల పంపిణీలో సమానత్వాన్ని పాటిస్తేనే బడుగు వర్గాల్లో విశ్వాసం బలపడుతుంది. లేదంటే “సామాజిక న్యాయం” అనే నినాదం ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉంది.

# “ధాత్రి “సాంగ్స్ పోస్టర్ ఆవిష్కరణ



**నస్పూర్ ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి ):** నస్పూర్‌కు చెందిన యువ నటుడు లక్కీ వెంకట్ హీరోగా నటిస్తున్న ధాత్రి సినిమా పాటల ఆవిష్కరణ కార్యక్రమం మహాశివరాత్రి నాడు ఘనంగా ఆవిష్కరించారు. పవిత్ర వాతావరణంలో,భక్తిశ్రద్ధల మధ్య మార్కండేయ దేవాలయంలో ఈవేడుక నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ అర్చకుల ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో లక్కీ వెంకట్, హీరోయిన్ ఆధ్యా శర్మ, నిర్మాత & దర్శకుడు గిరి పయ్యావుల పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో లక్కీ వెంకట్ చేతుల మీదుగా సినిమా ఆడియో విడుదల చేయడం చిత్ర



బృందానికి మరింత శుభపరిణామంగా భావిస్తున్నారు. ఈసందర్భంగా చిత్రబృందం మాట్లాడుతూ,ధాత్రి చిత్రం కుటుంబ విలువలు, భావోద్వేగాలు మరియు సామాజిక సందేశంతో రూపొందుతున్నదని తెలిపారు.సంగీతం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండబోతుందని, పాటలు కథకు బలాన్నిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.హీరో లక్కీ వెంకట్ మాట్లాడుతూ, ఈ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని, ప్రేక్షకుల ఆశీర్వాదం మరియు ఆదరణతో చిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. హీరోయిన్ ఆధ్యా శర్మ కూడా కథలో తన పాత్రకు మంచి ప్రాధాన్యం ఉందని, ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. పవిత్ర దేవాలయంలో ఆడియో ఆవిష్కరణ జరగడం చిత్రానికి మంచి శుభారంభంగా భావిస్తూ, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ధాత్రి చిత్రం ప్రేక్షకుల హృదయాలను తాకే భావోద్వేగ కథతో, హృద్యమైన సంగీతంతో మంచి విజయం సాధిస్తుందని సినీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.



## ప్రశాంతంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కే హరిత**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిత అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్ట రేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నిక, ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కే హరిత, ఎస్ పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం డెవిడ్ తో కలిసి పర్యవేక్షించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటి లోని చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎల్లాంటి అవాంచ నియ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా మెంగ్రె ఆకాష్



**ఆసిఫాబాద్, టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** కుమురం భీమ్ జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో రాజకీయ పరిణామాలు ఉత్కంఠభరితంగా మారాయి. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) చైర్మన్ పదవిని కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ అభ్యర్థి మెంగ్రే ఆకాష్ చైర్మన్‌గా ఎన్నికై పట్టణ పాలనలో పార్టీ ఆధిపత్యాన్ని చాటుకున్నారు.ప్రారంభంలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్లాకు 10 మంది కౌన్సిలర్ల మద్దతు కనిపించినప్పటికీ, చివరి నిమిషంలో స్వతంత్ర కౌన్సిలర్ గుండా స్నేహ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థికి చేరడం నిర్ణాయకమైంది. ఈ విధంగా మెంగ్రే ఆకాష్‌కు అవసరమైన మెజారిటీ లభించి చైర్మన్ పదవిని అధిరోహించారు. వైస్ చైర్మన్‌గా కూడా బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగింది. ఎం.డి. అహ్మద్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్ రెండూ బీఆర్ఎస్ ఖాతాలో చేరడం తో ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం రాబోయే రోజుల్లో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని ప్రకటించింది.

## భద్రఖాళి ఆలయంలో శివరాత్రి కళ...

**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 16:ప్రజాజ్యోతి:** పెంచికల్పేట్ మండలం లోని పంచకళపురి క్షేత్రంలో వెలసిన 450 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన దేవాలయం శ్రీ



భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు సోమవారం వైభవంగా మారాయి. మూడు రోజుల పాటు కొనసాగే జాతరలో భాగంగా సోమవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు పూర్తి చేసుకొని అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ తగు జాగ్రత్తలు చేపట్టారు.

# సింగరేణిలో బద్లీ వర్కర్‌కు కొత్త పేరు 'జనరల్ అసిస్టెంట్ ట్రెయినీ'

## సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యం



**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో (రాజజూ) కారుణ్య నియామకాల కింద పనిచేస్తున్న 'బద్లీ వర్కర్' హోదాను ఇకపై లి'జనరల్ అసిస్టెంట్ ట్రెయినీ'లిగా మార్చాలని సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు కార్పొరేట్ పర్సనల్ విభాగం సర్క్యులర్ జారీ చేసింది. సేవలో ఉన్న సమయంలో ఉద్యోగి మృతి చెందడం లేదా వైద్యపరంగా అశక్తతకు గురైన సందర్భాల్లో వారి అర్హులైన ఆధారితులకు జాతీయ కోల్ వేజ్ ఒప్పందాల (ఎన్ సి డబ్లు ఎ ) ప్రకారం కారుణ్య నియామకాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు పురుష ఆధారితులకు బద్లీ వర్కర్ (అండర్‌గ్రౌండ్), మహిళా ఆధారితులకు బద్లీ వర్కర్, దివ్యాంగ ఆధారితులకు బద్లీ వర్కర్ (సర్ఫేస్) హోదాలతో నియామకాలు జరుగుతున్నాయి. ఈ హోదాను మార్చాలంటూ ఏఐటీయూసీకి అనుబంధంగా ఉన్న గుర్తింపు పొందిన ఎస్సీ వర్కర్స్ యూనియన్ 38వ, 39వ పీరియాడికల్ స్ట్రక్చర్డ్ మీటింగ్‌లలో (2025 మార్చి 7, నవంబర్ 10 తేదీల్లో) ప్రతిపాదన చేసింది. యూనియన్ అభ్యర్థనను పరిశీలించిన సింగరేణి యాజమాన్యం, 'బద్లీ వర్కర్' స్థానంలో 'జనరల్ అసిస్టెంట్ ట్రెయినీ'గా హోదా మార్పుకు సమర్థ అధికారి ఆమోదం తెలిపినట్లు సర్క్యులర్‌లో యాజమాన్యమ తెలిపింది .హోదా మార్పు తప్ప ఇతర నియామక నిబంధనలు, సేవా షరతుల్లో ఎలాంటి మార్పులు ఉండవని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. సంబంధిత విభాగాలు అవసరమైన చర్యలు తీసుకోవాలని యాజమాన్యం ఆదేశించింది. ఈ సర్క్యులర్‌కు సమర్థ అధికారి ఆమోదం ఉందని పేర్కొంటూ, అన్ని గనులు, విభాగాలు, ప్రాంతీయ కార్యాలయాలు, అలాగే ఎస్ఏపీ హెచ్ఆర్ మాడ్యూల్‌లో హోదా మార్పులు చేయాలని సూచనలు జారీ చేశారు.

# మాకు నీళ్లు కావాలి!గురుకులానికి కనీస సదుపాయాలు కల్పించాలి

## మంచినీళ్ల కోసం రోడ్డెక్కిన గురుకుల విద్యార్థినిలు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని చింతపల్లి గురుకుల పాఠశాలలో మంచినీటి సమస్య ఉద్రిక్తరూపం దాల్చింది. గత రెండు రోజులుగా హాస్టల్‌కు సరఫరా కావాల్సిన నీరు పూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. త్రాగునీరు, స్నానాల కోసం అవసరమైన నీరు అందకపోవడంతో వారి దైనందిన జీవనం స్థంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినిలు చెబుతున్న వివరాల ప్రకారం.. హాస్టల్‌లో ఉన్న బోరు మోటారు సక్రమంగా పనిచేయకపోవడం, నీటి ట్యాంకులు ఖాళీ కావడం వంటి సమస్యలు నెలకొన్నాయి. తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆరోపించారు. రెండు రోజులుగా తగిన నీరు లేకపోవడంతో కొందరు విద్యార్థినిలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. సమస్యను పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాలేదని విద్యార్థినిలు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సమయపాలన పాటించడం లేదని, బెల్లంపల్లి నుంచి ప్రయాణిస్తూ పాఠశాల పరిపాలనపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.గురుకులంలో నివసించే విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంలో యాజమాన్యం విఫలమైందని వారు విమర్శించారు.ఇదిలా ఉండగా, సోమవారం విద్యార్థినిలు తమ ఆవేదనను వ్యక్తం చేసేందుకు వినూత్నంగా నిరసన చేపట్టారు. చేతుల్లో మంచినీళ్ల బకెట్లు, డబ్బాలు పట్టుకుని పాఠశాల ప్రాంగణం నుంచి తిర్యాణి మెయిన్ రోడ్ మీదుగా కొమరం భీమ్ చౌరస్తా వరకు ర్యాలీగా నడిచారు. "మాకు నీళ్లు కావాలి", "గురుకులానికి కనీస సదుపాయాలు కల్పించాలి" అంటూ నినాదాలు చేశారు. చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడంతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు విద్యార్థినిలకు మద్దతుగా నిలిచారు. హాస్టల్‌లో చదువుకునే పిల్లలకు త్రాగునీరు వంటి మౌలిక అవసరాలు కూడా అందకపోవడం బాధాకరమని అభిప్రాయపడ్డారు. గురుకులాలు పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉండాలని, అలాంటి విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత అనర్థమని పేర్కొన్నారు.సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నీటి సరఫరా సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. బోరు మరమ్మతులు, ట్యాంక్ శుభ్రపరిచే పనులు, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాత్కాలిక నీటి సరఫరా చేపడతామని అధికారులు తెలిపారు.అయితే హామీలు మాత్రమే కాకుండా శాశ్వత పరిష్కారం కావాలని విద్యార్థినిలు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, ప్రత్యామ్నాయ వనరులను ఏర్పాటు చేయడం, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని వారు కోరుతున్నారు. ఈ ఘటన జిల్లాలోని ఇతర గురుకుల పాఠశాలల పరిస్థితులపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి, వారి విద్యాభ్యాసానికి అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందనేది చెప్పకనే చెప్పొచ్చు అనేది సందేహం అక్కర్లేదనిపిస్తుంది. వారికి సదుపాయాలు, వారి గోసలు తీరేనా అనేది వేచిచూడాల్సిందే.



# ఈ నెల 17న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు

**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** ఈ నెల 17 న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవు. ఈ నెల 17 న శ్రీ సంత్ సేవాలాల్ మాహారాజ్ జయంతి ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు సెలవును ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కే హరితా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు ప్రి ఫైనల్ పరిక్షలు వున్నందున వీరికి సెలవు వర్తించ దన్నారు. ఈ సెలవు దినాన్ని మార్చి 14 రెండో శనివారం రోజున పని దినంగా విద్య సంస్థలు పని చేస్తాయని కలెక్టర్ తెలిపారు.

## సి ఎం కప్ అండర్14 తైక్వాండోలో జిల్లా స్థాయి బంగారు పథకం సాధించిన రివిలేషన్ పాఠశాల విద్యార్థి నాగుల శశివర్ధన్



**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** రివిలేషన్ పాఠశాల విద్యార్థి నాగుల శశివర్ధన్ సి ఎం కప్ అండర్14 తైక్వాండోలో జిల్లా స్థాయి బంగారు పథకం సాధించారు .ఈ నెల 12వ తేదీన మంచిర్యాల పట్టణంలోని లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలలో తైక్వాండో జిల్లా స్థాయి అండర్14 వయో వర్గం (38 కిలోల బరువు విభాగం)లో రివిలేషన్ పాఠశాలకు చెందిన విద్యార్థి నాగుల శశివర్ధన్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించాడు. ఈ ఘన విజయంలో విద్యార్థి శశివర్ధన్‌ను నిరంతరం ప్రోత్సహించిన అతని తల్లిదండ్రులు సౌందర్య శ్రీనివాస్ దంపతులకు, తైక్వాండో శిక్షణ అందించిన మాస్టర్ జి. అరుణ్ కుమార్ లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాపోలు విష్ణువర్ధన్ రావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెర్ల ప్రశాంత్ , విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని వినతి



**జన్నారం,ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ కార్యాలయంలో అంగన్వాడి కేంద్రంలో, వెలుగు కేంద్రంలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున గ్రామ వార్డు మెంబర్ నల్ల తిరుపతి ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బోర్డులు లేకపోవడం వలన సామాన్య ప్రజలు సమాచారం కోసం ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని కావున అధికారుల వివరాలతో కూడిన బోర్డులను ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని కోరారు.

# శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో ఐఎన్టీయూసీ గేట్ సమావేశం

- కార్మిక సమస్యలపై యాజమాన్యానికి వినతి త్వరలో పరిష్కారమని హామీ
- ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు




మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టీయూసీ (భారత జాతీయ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ) ఆధ్వర్యంలో గేట్ సమావేశంను సోమవారం ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యం లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ నాయకులు కార్మికులను నేరుగా కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఓపెన్‌కాస్ట్ ఫిట్ కార్యదర్శి ఓరం జగన్ నాయకత్వంలో నిర్వహించిన ఈ గేట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామని, సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రధాన డిమాండ్లు: ఓపెన్‌కాస్ట్‌లోని బొగ్గు నిర్వహణ విభాగం పరిధిలో పనిచేస్తున్న విద్యుత్, యాంత్రిక తదితర విభాగాల ఉద్యోగులకు విశ్రాంతి శాలలు, సామాన్లు భద్రపరుచుకునే గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓపెన్‌కాస్ట్ ప్రాంగణంలో విభాగాలు దూరదూరంగా ఉన్నందున, ప్రతి విభాగానికి తగినన్ని మరుగుదొడ్లు మరియు ఖనిజ జల కేంద్రాలు ఏర్పాటు చేయాలని గని అధికారులను కోరారు. వాహనాలు, మోటారు మరమ్మత్తులు, విద్యుత్ విభాగాలకు అవసరమైన విడిభాగాలను తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. షిఫ్టులో పనిచేస్తున్న నెలవారీ వేతన ఉద్యోగులు వారపు విశ్రాంతిని అదే వారంలో తీసుకోవాలనే నిబంధనను సడలించి, గతంలో ఉన్న విధంగా మూడు నెలల లోపు ఎప్పుడైనా వారపు విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమస్యలపై ఐఎన్టీయూసీ నాయకులు ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అధికారి సి. హెచ్. వెంకటేశ్వర్లును కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరగా, ప్రాజెక్టు అధికారి సానుకూలంగా స్పందించి త్వరలోనే అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు: చె. భీమ్‌రావు, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్‌రెడ్డి, జీవన్ జోయల్, ల్యాగల శ్రీనివాస్, శీలం చిన్నయ్య. ఓపెన్‌కాస్ట్ నాయకులు: జాన్సన్, రమేష్, అంకుస్, కందుల శంకరయ్య, తిరుపతి,పాల్గొన్నారు.

# పార్టీకి నమ్మకద్రోహం చేసినవారిపై కాంగ్రెస్ కఠిన చర్యలు తీసుకోవాలి

వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ



ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీలో సభ్యుల నమ్మకానికి మోసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు హెచ్చరించారు. పార్టీకి నమ్మకద్రోహం చేసిన అలాంటి వ్యక్తిపై తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిర్ణయించుకున్నారు. వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ తెలిపారు, పార్టీకి నమ్మకద్రోహం చేయడం రాజకీయ వ్యవహారాల్లో అసహ్యానికి గురిచేసే పని అని. ఈ పరిస్థితిని సమర్థవంతంగా నియంత్రించడం ద్వారా పార్టీ విధానాలను బలంగా నిలబెట్టడం ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే, పార్టీకి మోసం చేసినవారికి తగిన శిక్ష విధించడం ద్వారా ఇతర సభ్యులకు గుణపాఠం నేర్పడం లక్ష్యంగా ఉందని స్పష్టంగా తెలిపారు.

## కోరం లేక వాయిదా పడ్డ ప్రమాణ స్వీకారాలు

రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరైన కోరం లేకపోవడంతో వాయిదా పడింది. సోమవారం ఉదయం నిర్ణయించిన సమయానికి క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ, గెలిచిన కౌన్సిలర్లు సరైన సమయానికి హాజరు కాకపోవడంతో కార్యక్రమాన్ని కొనసాగించడం సాధ్యపడలేదు.

# క్యాతనపల్లిలో ప్రమాణ స్వీకారం వాయిదా



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి : క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తతలు చెలరేగాయి. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థులు అధిక స్థానాలు గెలుచుకోగా,సిపిఐ పార్టీ నుండి నలుగురు సభ్యులు విజయం సాధించారు. దీంతో బిఆర్ఎస్‌సిపిఐలకు స్పష్టమైన మెజార్టీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగాల్సి ఉండగా, ఉదయం నుంచే మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న బిఆర్ఎస్, సిపిఐ అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరుపక్షాల నాయకులను చెల్లాచెదురు చేస్తూ కార్యక్రమాన్ని నిలిపివేశారు.

### "అధికార బలంతో ప్రజా తీర్పు ఆపలేరు" బాల్క సుమన్

ఈ ఘటనపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అధికార బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన ఆరోపించారు. "కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లేకపోవడంతో తన అధికారాన్ని వినియోగించి ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రమాణ స్వీకారానికి వస్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, అధికార పార్టీ దుశ్చర్యలకు సమాధానం తప్పదని హెచ్చరించారు.

### అధికారుల వివరణ

ఇదిలా ఉండగా, ఫోరం సభ్యులు సమయానికి హాజరుకాలేదని, అందువల్లే ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని మందమర్రి తహసీల్దార్ సతీష్ వెల్లడించారు. చట్టపరమైన ప్రక్రియల ప్రకారమే నిర్ణయం తీసుకున్నామని అధికారులు స్పష్టం చేశారు.

### రాజకీయ వేడి పెరుగుతోంది

క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈ పరిణామం రాజకీయంగా కీలక మలుపుగా మారింది. మెజార్టీ తమవేనని బిఆర్ఎస్‌సిపిఐ వర్గాలు వాదిస్తుండగా, అధికార కాంగ్రెస్ మాత్రం చట్టపరమైన ప్రక్రియను అనుసరించామని చెబుతోంది. ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందనే అంశంపై స్పష్టత లేకపోవడంతో రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠభరితంగా మారింది. ప్రజాస్వామ్య విలువలు, అధికార వినియోగం, పోలీసుల పాత్రపై చర్చలు మొదలయ్యాయి. ప్రజా తీర్పు అమలు కావడం ఆలస్యమైతే ప్రజల్లో అనుమానాలు పెరుగుతాయి. రాజకీయ విభేదాలు ఎంత ఉన్నా, చట్టబద్ధ ప్రక్రియలు పారదర్శకంగా జరిగితేనే ప్రజాస్వామ్యంపై విశ్వాసం నిలుస్తుంది. క్యాతనపల్లిలో నెలకొన్న పరిస్థితులపై ఉన్నతాధికారులు స్పష్టతనిచ్చి, ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది.

# వ్యక్తిగత కీర్తి కోసం కాకుండా సమాజ ప్రయోజనాల కోసమే



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం లోని డబ్బా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్‌ను యువ సర్పంచ్ డోంగ్రీ సంతోష్ ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాల ప్రాధాన్యతపై చర్చిస్తూ జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో సానుకూల స్పందన కలిగించింది.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. సర్పంచ్ డోంగ్రీ సంతోష్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి చప్పిడి ప్రకాశ్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో సేవా కార్యక్రమాల అవసరంపై అవగాహన కల్పిస్తూ సమావేశం నిర్వహించారు. సన్మానం అందుకున్న చప్పిడి ప్రకాశ్ మాట్లాడుతూ.. తాను చేపట్టిన సేవా కార్యక్రమాలు వ్యక్తిగత కీర్తి కోసం కాకుండా సమాజ ప్రయోజనాల కోసమేనని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు విద్యాసహాయం, వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, నిరుపేదలకు అవసరమైన వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు కూడా మాట్లాడి చప్పిడి ప్రకాశ్ సేవలను అభినందించారు. గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ కార్యక్రమాలను విస్తరించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసిందని పేర్కొన్నారు.

# 43 వ డివిజన్ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తాను

**కార్పొరేటర్ చిలువేరు జ్యోతి శ్రీనివాస్**






**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి మెజార్టీతో గెలుపొందిన కార్పొరేటర్ చిలువేరు జ్యోతి శ్రీనివాస్ కు ఘన స్వాగతం లభించింది. తనను నమ్మి ఓటు వేసి గెలిపించిన డివిజన్ ఓటర్ మహాసేయులందరికీ ఆమె సోమవారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంరేస్స్ పార్టీ ఏర్పాటు చేసిన క్యాంపు నుంచి బస్సులో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకుని అక్కడ జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. 43వ డివిజన్ రాంనగర్‌లోని ఆమె నివాసం వద్ద నుంచి అట్టహాసంగా విజయోత్సవ ర్యాలీ ప్రారంభమైంది. డీజే ద్వారా ఆటపాటలతో ర్యాలీ హోరెత్తగా, టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, ఆమె భర్త శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయయాత్రలో భాగంగా కార్పొరేటర్ చిలువేరు జ్యోతి శ్రీనివాస్ 43వ డివిజన్‌లోని ప్రజల ఇళ్లకు వెళ్లి, శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచుతూ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "డివిజన్‌లోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తాను. మా నాయకుడు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో అవసరమైన నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపడతాం" అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తనకు 43వ డివిజన్‌లో కాంగ్రెస్ మహిళా అభ్యర్థి కార్పొరేటర్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు, అలాగే మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావుకు కార్పొరేటర్ జ్యోతి తో పాటు ఆమె భర్త శ్రీనివాస్ కూడా కృతజ్ఞతలు తెలిపారు

# మేయర్ పదవి పై ఆశావహుల ఆశలు గల్లంతు



**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు మేయర్ పదవిపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. మొత్తం 44 మంది కార్పొరేటర్లు గెలిచిన నేపథ్యంలో, పార్టీకి బలమైన ఆధిక్యం లభించడంతో మేయర్ పీఠంపై పోటీ తీవ్రంగా ఉండటం సహజం. ముఖ్యంగా సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులైన కార్పొరేటర్లు,సామాజిక వర్గాల ప్రతినిధులు తమ సేవలు, అనుభవం, రాజకీయ ప్రభావం ఆధారంగా ఈ పదవిని ఆశించారు.ఎన్నికల ఫలితాల తర్వాత కార్పొరేషన్‌లో రాజకీయ చర్చలన్నీ మేయర్ ఎన్నిక చుట్టూ తిరిగాయి. వర్గ సమీకరణాలు, సామాజిక సమతౌల్యం, ప్రాంతీయ ప్రాతినిధ్యం వంటి అంశాలు కీలకంగామారాయి. ఆశా వాహులు పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరిపి తమ వాదనలు వినిపించారు.తమకు అవకాశమిస్తే అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.అయితే చివరి క్షణంలో పార్టీ అధిష్టానం అనూహ్య నిర్ణయం తీసుకుంది.పెద్దగా చర్చలో లేని కార్పొరేటర్‌కు మేయర్ పదవి అప్పగించడంతో ఆశావాహుల ఆశలు ఒక్కసారిగా గల్లంతయ్యాయి. చివరి వరకు పోటీదారుల జాబితాలో ఉన్న పలువురు నేతలు ఈ నిర్ణయంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. నిర్ణయం వెలువడిన వెంటనే కార్పొరేషన్ రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమైంది.పార్టీ అధిష్టానం జారీ చేసిన విప్‌తో పరిస్థితి మరింత స్పష్టమైంది.పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా వ్యవహరించరాదని స్పష్టం చేయడంతో,అసంతృప్తి ఉన్నప్పటికీ ఎవరూ బహిరంగంగా వ్యతిరేకించ లేకపోయారు. పార్టీ క్రమశిక్షణను కాపాడాలనే ఉద్దేశంతో ఆశావాహులు తలవంచక తప్పలేదు. అయితే లోలోపల అసంతృప్తి కొనసాగుతోందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొంతమంది ఆశావాహులు తమ అనుచరులతో సమావేశమై భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై చర్చిస్తున్నట్లు సమాచారం.పార్టీ నిర్ణయం వెనుక సామాజిక సమీకరణలు,రాజకీయ సమతౌల్యం,భవిష్యత్ ఎన్నికల వ్యూహం వంటి అంశాలు ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాజకీయ సమీకరణాలను బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉండొచ్చని కూడా అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.స్థానిక ప్రజల్లో మాత్రం కొత్త మేయర్‌పై అభివృద్ధి ఆశలు పెరిగాయి.నగర మౌలిక వసతులు,డ్రైనేజ్ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యలు,పట్టణ పరిశుభ్రత,పారిశుద్ధ్య నిర్వహణ వంటి సమస్యల పరిష్కారంపై ప్రజలు దృష్టి పెట్టారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఇదిలా ఉండగా,కాంగ్రెస్ పార్టీలో ఈ పరిణామం అంతర్గత అసంతృప్తికి దారితీయవచ్చని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. అసంతృప్తిని సమర్థవంతంగా సమన్వయం చేయకపోతే భవిష్యత్‌లో వర్గ విభేదాలకు దారితీసే అవకాశముందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పార్టీ నాయకత్వం మాత్రం క్రమశిక్షణతో ముందుకు సాగాలని, అభివృద్ధి రాజకీయాలపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నట్లు సమాచారం.మొత్తనికి మంచిర్యాల కార్పొరేషన్‌లో మేయర్ ఎంపిక రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఆశావాహుల ఆశలు చెదిరిపోయినా,పార్టీ ఐక్యతను కాపాడుకోవడం, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం ఇప్పుడు కొత్త నాయకత్వం ముందున్న ప్రధాన సవాలుగా మారింది.



# మున్సిపల్ ఎన్నికల్లో బోగస్ ఓట్లతో కాంగ్రెస్ అనైతిక విజయం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపణ**

**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 52వ డివిజన్లో బోగస్ ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అనైతికంగా గెలిచిందని నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు 52వ డివిజన్ బీజేపీ అభ్యర్థి కోటగిరి స్వాతి రవి కుమార్తో కలిసి బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో సోమవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, 52వ డివిజన్ జన్మభూమి నగర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి నివాసంగా చూపిన ఇంటి నంబర్ 4-128 పై మందమర్రి మున్సిపాలిటీ నుంచి సుమారు 130 బోగస్ ఓట్లను నమోదు చేయించి, పోలింగ్ రోజున అక్కడే ఓట్లు వేయించారని తెలిపారు. అలాగే ఇంటి నంబర్లు 4-59 మరియు 4-101పై లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు 50కి పైగా ఓటర్లను మున్సిపల్ ఓటర్లుగా చేర్చి ఓట్లు వేయించారని ఆరోపించారు. ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అనైతికంగా గెలిచిందన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి బోగస్ ఓట్లతో గెలిచిన 52వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి కిషోర్ ఎన్నిక రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని వెంకటేశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, విచారణ నిర్వహించి బోగస్ ఓట్లు ఉన్నట్టు తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకట కృష్ణ, పొన్నవేణి సదయ్య, నల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా ఉపాధి మార్గదర్శక కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 18 న ఉద్యోగ మేళా

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు శుభవార్త. జిల్లా ఉపాధి మార్గదర్శక కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 18 (బుధవారం) న ఉదయం 10.30 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. ఈ ఉద్యోగ మేళా మోడల్ కెరీర్ సెంటర్, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్, హైటెక్ సిటీ కాలనీ ఎదురుగా, మంచిర్యాలలో జరుగుతుందని వెల్లడించారు. ఈ మేళాలో మహీంద్రా ఆటోమోటివ్ మాన్యుఫాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, మంచిర్యాల సంస్థలో 20 ఖాళీలు భర్తీ చేయనున్నారు. టెక్నికల్ అసిస్టెంట్, అడ్వైజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఫ్లోర్ కోఆర్డినేటర్, స్పేర్ పార్ట్స్ పికర్ వంటి ఉద్యోగాలు ఉన్నాయి. ఐటీఐ, డిప్లొమా (మెకానికల్ ఇంజినీరింగ్) లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులు. జీతం నెలకు 13 వేల నుంచి 16 వేల వరకు చెల్లిస్తారు. అదేవిధంగా వినయ్ టీవీఎస్, మంచిర్యాల సంస్థలో 4 ఖాళీలను భర్తీ చేయనున్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్, డ్రైవర్ (ఆశోక్ లేలాండ్/రెండు చక్రాల వాహన ట్రాన్స్‌పోర్ట్ బ్యాడ్జ్ లైసెన్స్ అవసరం), ఆఫీస్ బాయ్ పోస్టులు ఉన్నాయి. ఎస్సెస్సీ, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. జీతం 8 వేల నుంచి 13 వేల వరకు ఉంటుందని, కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, బయోడేటాతో హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 70930 75333, 90594 86633, 83330 59029, 91103 68501 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# నగరానికి డిప్యూటీ మేయర్ పదవి



**మంచిర్యాలప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల నగర పాలనలో కీలక బాధ్యతగా భావించే డిప్యూటీ మేయర్ పదవిని తనకు అప్పగించినందుకు శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు మాజీ డీసీసీ అధ్యక్షులు సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా పని చేస్తానని,ఈఅవకాశం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన బాధ్యతగా స్వీకరిస్తున్నానని 54 వ డివిజన్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య పేర్కొన్నారు.తనను డిప్యూటీ మేయర్ పదవికి ఎంపిక చేయడం వెనుక ఉన్న నాయకత్వం దూరదృష్టిని నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. నగరాభివృద్ధి, పారిశుధ్యం,తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.అభివృద్ధి పనులు ప్రతి వార్డుకు సమానంగా చేరేలా చర్యలు తీసుకుంటానని,ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తానని చెప్పారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు ,యువత మరియు వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాననితెలిపారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ చేస్తానని, పారదర్శక పాలనకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే నగరం అభివృద్ధి సాధ్యమని, అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మంచిర్యాల నగరాన్ని శుభ్రంగా, సుస్థిరంగా,అభివృద్ధి పథంలో నడిపించే దిశగా కృషి చేస్తానని,ప్రజల విశ్వాసమే తనకు బలం అని తెలిపారు.డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ఘనంగా శ్రీ పావురాజేశ్వర స్వామి జాతర: పోటెత్తిన భక్తజనం





**దండేపల్లి, ఫిబ్రవరి 16:** మండలంలోని పెద్దపేట సమీపంలో వెలసిన శ్రీ పావురాజేశ్వర స్వామి జాతర సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. మహాశివరాత్రి మరుసటి రోజున ప్రతిఏటా నిర్వహించే ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి, ముఖ్యంగా యాదవ కులస్తులు,సమీప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు భక్తులు తమ కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా బెల్లంతో తులాభారం వేసి భక్తిని చాటుకున్నారు.ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం ముగిసిన మరుసటి రోజే ఈ జాతర నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో, శివనామ స్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు తగిన ఏర్పాట్లు చేశారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజల సమస్యల కోసం పోరాటం

**మంచిర్యాల, 16, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి గెలిచిన కార్పొరేటర్లు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తారని నడిపెల్లి దివాకర్ రావు స్పష్టం చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కాలనీలో గల తన నివాసంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్లుగా గెలిచిన తమ పార్టీ అభ్యర్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచిర్యాలలో జరిగిన ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని ఆరోపించారు. బెదిరింపులు, డబ్బుల పంపిణీ వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ ఉన్న విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఖనామినేషన్ దశ నుంచే కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఇక్కడ జరిగిన ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటివని వ్యాఖ్యానించారు. ఓటింగ్ శాతం పెరగకుండా తగ్గిందన్నారు. గతంలో అంగన్‌వాడీల ద్వారా పోలింగ్ స్లిప్పులు వార్డుల వారీగా పంపిణీ చేసేవారని, ఈసారి చాలా మంది ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు అందకపోవడం వల్లే పోలింగ్ శాతం తగ్గినట్లు అనిపిస్తోందన్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోందని తెలిపారు. తమ పార్టీ తరపున పోటీ చేయాలనుకున్న అభ్యర్థులను బెదిరించడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. గులాబీ కండువా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, అదే కండువాతో తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను సాధించి, పదేళ్ల పాటు రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా పరిపాలించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఒక్కరు పార్టీ మారినంత మాత్రాన ప్రజల్లో తమ పార్టీపై ఉన్న విశ్వాసం, నమ్మకం, అభిమానం ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మంచిర్యాలలో గులాబీ జెండా ఎగరవేస్తామని, తమ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కువ మంది కార్పొరేటర్లు గెలవకపోయినా, ప్రతిపక్షంగా ప్రజల సమస్యల కోసం పోరాడతామని, ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. తమ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరినీ తమ ప్రజలుగానే భావిస్తామని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# నస్పూర్ పట్టణానికి దక్కిన గౌరవం

**నస్పూర్ ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల నగర పాలనలో కీలకమైన ఘట్టం చోటుచేసుకుంది.నస్పూర్ పట్టణానికి చెందిన 32వ డివిజన్ కార్పొరేటర్ ధరణి మధుకర్ మంచిర్యాల కార్పొరేషన్ మేయర్‌గా నేడు అధికార బాధ్యతలు స్వీకరించారు.స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జరిగిన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ధరణి మధుకర్ మాట్లాడుతూ తన ఎన్నిక ప్రజల ఆశీర్వాదం,పార్టీ నాయకత్వ విశ్వాసం,ప్రజల మద్దతుతో సాధ్యమైందని తెలిపారు. ముఖ్యంగా శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు మాజీ డీసీసీ అధ్యక్షులు సురేఖ ఆశీర్వాదం, మార్గదర్శకతతో ఈ బాధ్యతలు చేపట్టడం తనకు గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.నగర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఆయన,మంచిర్యాల ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం,ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవడం, దెబ్బతిన్న రహదారులను పునర్నిర్మించడం,వీధి వెలుగులు మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పారదర్శక వ్యవస్థను అమలు చేస్తానని చెప్పారు.నస్పూర్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ పట్టణంలోని మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంపై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తానన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి చెందిన మున్సిపల్ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.మేయర్ ఎన్నికతో నగర ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రజా పరిపాలనను అందిస్తానని ధరణి మధుకర్ హామీ ఇవ్వడంతో అభివృద్ధి పట్ల ప్రజల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ ఘన విజయం

## ఆకాష్ చైర్మన్, యండీ. అహ్మద్ వైస్ చైర్మన్

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. మున్సిపల్ చైర్మన్‌గా ఆకాష్, వైస్ చైర్మన్‌గా ఎండీ. అహ్మద్ను కౌన్సిలర్లు ఒప్పుకుని ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి స్థానిక పాలనలో ఆధిపత్యాన్ని కాపాడే ఈ విజయాన్ని పార్టీ కార్యకర్తలు పెద్ద ఉత్సాహంగా స్వాగతించారు. కొత్త చైర్మన్ మరియు వైస్ చైర్మన్ నేతృత్వంలో మున్సిపల్ అభివృద్ధి, సమన్వయ పాలనకు త్రిప్పుబాటు ఏర్పడనుందని పార్టీ నేతలు పేర్కొన్నారు.

**రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు:**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభావం బలపడింది

స్థానిక రాజకీయాల్లో పార్టీకి గట్టి ఆధిపత్యం ఏర్పడినందున ప్రజాసేవా కార్యక్రమాలు వేగవంతం అవుతాయి ఈ ఘన విజయం స్థానిక రాజకీయ వాతావరణాన్ని మార్చేసిందని, ప్రజల ఆకాంక్షలను పూరించే దిశగా బీఆర్ఎస్ ముందుకు సాగనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.





# బీసీ యువజన సంఘం తరపున ఆకాష్‌కు ప్రత్యేక అభినందనలు

**శాలువాతో సత్కరించి మిఠాయిలతో సంబరాలు**




**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** నిరుపేద కుటుంబం నుంచి ప్రజా నాయకుడిగా ఎదిగి మున్సిపల్ చైర్మన్ స్థాయికి చేరుకున్న బహుజన బిడ్డ మెంగ్రే ఆకాష్ విజయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఆకాష్‌ను బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆకాష్‌ను శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థి దశలోనే ఉద్యమ నాయకుడిగా ఎదిగి, యువజన మరియు విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన ఆకాష్ నేడు ఆసిఫాబాద్ మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఎన్నిక కావడం గర్వకారణమని ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెంగ్రే ఆకాష్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కోవా లక్ష్మీ గారికి, బీఆర్ఎస్ కౌన్సిలర్లకు మరియు మద్దతు ఇచ్చిన ఇతర నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పారదర్శక పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో తనకు అన్ని విధాలా సహకరించిన ఆవిడపు ప్రణయ్ కుమార్‌కు ఆకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా బీసీ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.

# బయటపడిన పేగు బంధం అమ్మ ప్రేమ తన బిడ్డ దూడ కోసం అటు ఇటు వెతుకుతూ మౌనంగా విలపిస్తున్న తల్లి ఆవు

- తల్లి ప్రేమకు సాక్ష్యంగా తన బిడ్డను కోల్పోయిన ప్రదేశానికే మరుసటి రోజు సంబంధిత శాఖ అధికారులను తీసుకెళ్లిన ఆవు
- మూగ జీవి చూపించిన మమకారం మనుషులకు ఓ పాఠం, ఆ దృశ్యం చూపించిన ప్రతి మనసును కదిలించింది
- మనుషులలో మానవత్వం క్రమంగా క్షీస్తున్న ఈ కాలంలో స్వార్థం బంధాలపై నీడ వేసిన ఈ పరిస్థితుల్లో
- మూగ జీవి చూపించిన ప్రేమకు భాష అవసరం లేదని బంధానికి మాటలు అవసరం లేదని నిరూపించింది తల్లి ఆవు
- దట్టమైన అడవిలో దూడను చంపిన పెద్దపులి నిర్ధారించిన అడవి శాఖ సెక్షన్ అధికారి వల్క మోహన్ రావు



**ఫిబ్రవరి 16, సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని ఇటుకల పహాడ్ గ్రామంలో దట్టమైన అడవి ప్రాంతంలో హృదయాన్ని కదిలించే ఘటన చోటు చేసుకుంది. బయటపడిన పేగుబంధం అమ్మప్రేమ తన బిడ్డ దూడ కోసం అటుఇటు వెతుకు తూ మౌనంగా విలపిస్తున్న తల్లి, ఆవు,తల్లి ప్రేమకు సాక్ష్యంగా తన బిడ్డను కోల్పోయిన ప్రదేశానికి మరుసటి రోజు సంబంధిత శాఖ అధికారులు తీసుకెళ్లిన తల్లిఆవు మూగజీవి చూపించినమమకారం మనుషులకు ఒకపాఠ ఆదృశ్యం చూపించిన ప్రతి మనసును కదిలించింది మనుషులలో మానవత్వం క్రమంగా క్షీణిస్తున్న ఈ కాలంలో స్వార్థం బంధాలపై నీడ వేసిన ఈ పరిస్థితులో మూగజీవి చూపించిన ప్రేమకు భాష అవసరం లేదని బంధానికి మాటలు అవసరం లేదని నిరూపించింది తల్లి ఆవు మనిషి తన భావాలను మాటలతో వ్యక్తం చేస్తాడు కానీ మూగజీవి తన హృదయంతో జీవిస్తుంది. ఆ తల్లి తన దూలను కోల్పోయిన బాధలో తిరిగిన తీరు మరుసటి రోజు అదే ప్రదేశానికి తీసుకెళ్లిన విధానం ఈ పేగు బంధం ఎంత పవిత్రమో తెలిపే కథనం మూగ జీవి చూపించిన ఆ ప్రేమ మన హృదయాలను తాకి మనస్సు లోనిమానవత్వాన్ని మేకోల్పోయింది తల్లి చూపించిన ప్రేమ మమకారం మనస్సుకు గొప్ప సందేశాన్ని ఇచ్చింది మానవత్వం అనేది పెద్దపెద్ద మాటలు కాదు చిన్న చిన్న అనుభూతులు ఉంటుంది జాలి కరుణ పరస్పర మమకారం ఇవే మనిషిని నిజమైన మనిషిగా నిలబెడతాయి, ఈ ఘటన మనకు గుర్తు చేస్తుంది మనం మనుషులమే కాబట్టి గొప్ప వాళ్ళం కాదు.మానవత్వంతో జీవించినప్పుడే గొప్పవాళ్ళం అవుతాం.ప్రకృతి మనకు ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది కానీ మనకు నేర్చుకోవాలనే తపన ఉండాలి. మూగ జీవి చూపించిన ఆ ప్రేమ కథనం మన హృదయాలను తాకి మనలోని మానవత్వాన్ని మేకోల్పోయింది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇటిక్యాల పహాడ్ గ్రామంలోని దట్టమైన అడవి ప్రాంతంలో నాగోసే భీమ్రావు కు చెందిన ఆవు దూడ తో కలిసి మేత కోసం వెళ్ళింది. ప్లాంటేషన్ సమీపంలోని దట్టమైన అడవి ప్రాంతంలో ఆవు దూడతో కలిసి మేత మేస్తూ ఉండగా అకస్మాత్తు గా పులి దాడి చేయడంతో లేగ దూడ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.సాయంత్రం తల్లి ఆవు ఇంటికి చేరింది. తన బిడ్డ అయినా లేగ దూడ కోసం అటు ఇటు వెతుకుతూ మౌనంగా విలపిస్తున్న ఆవును చూసి యజమాని భీమ్రావు హృదయం కదిలిపోయింది. అనుమానం కలిగిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మరుసటి రోజు ఇన్చార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి వల్క మోహన్ రావు అనిమల్ ట్రక్కర్లతో కలిసి ఇటిక్యాల పహాడ్ గ్రామానికి చేరుకొని యజమానిని భీమ్రావు ను ఆవును విడిచి పెట్టాలని సూచించగా దూడ కోసం ఆరాటంతో చలించిపోయిన తల్లి ఆవు తన బిడ్డ దూడ కోల్పోయి న అటవీ ప్రాంతంలో ఎటువంటి సందేహం లేకుండా అదే ప్రదేశం వైపు అటవీ శాఖ అధికారులతో కలిసి నడిచింది. తల్లి ఆవుతో కలిసి అటవీ ప్రాంతాన్ని పరిశీలి స్తున్న తరుణంలో పులి దాడి చేసిన ఘటన స్థలానికి ఆవు తీసుకువెళ్ళింది. అటవీ శాఖ అధికారుల పరిశీలనలో లేగ దూడ మృతి చెందిన జాడ స్పష్టంగా అనిమల్ ట్రక్కర్లతో కలిసి కనుగొన్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ రావు, పులి దాడి కారణంగానే దూడ మృతి చెందినట్లు నిర్ధారించారు.అడవి శాఖ అధికారులు తరపున రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పులి దాడిలో మరణించిన లేక దూడ తక్షణ నష్టపరిహారం యజమాని నాగోసే భీం రావు కు అందజేస్తామని హామీ ఇచ్చారు.అటవీ శాఖ మాట్లాడుతూ.. పశువుల కాపారులు దట్టమైన అడవి ప్రాంతంలోకి వెళ్లకూడదని సూచనలు జారీ చేశారు.



# సేఫ్టీ లాప్‌లాక్ లేని ఫెరిస్ వీల్, సందర్శకుల్లో ఆందోళన

- జాతర భద్రతా లోపాలు: యంత్ర తనిఖీలు మళ్ళీ పరిశీలించాల్సిన అవసరం
- ఫెరిస్ వీల్ భద్రతా భయాలు  అధికారుల వెంటనే స్పందన అవసరం
- వాంకిడి జాతరలో పెద్ద ప్రమాదం రాకుండా హెచ్చరిక

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:** వాంకిడి జాతరలో ఏర్పాటు చేసిన జాయింట్ వీల్ మీద వినోదం కోసం వచ్చిన సందర్శకులు భయంకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. స్థానికులు, కుటుంబసహిత సందర్శకులు చిన్నపిల్లల భద్రతకు సంబంధించిన లోపాలను గుర్తించారు.

**ప్రధాన సమస్యలు:**

సేఫ్టీ బెల్టులు సరిపడవు,రక్షణ దళాల తక్కువ సంఖ్య,సిబ్బంది పర్యవేక్షణ లోపాలు,యంత్రాల సాంకేతిక తనిఖీలు సుస్పష్టంగా లేవు స్థానికులు, "ఏవైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు వెంటనే స్పందించాలి" అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిపుణులు కూడా ఈ పరిస్థితి తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. జాతర నిర్వాహకులు మరియు భద్రతా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడం అత్యవసరమని సూచనలున్నాయి.

# అసిఫాబాద్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**కెరమెరి ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** అసిఫాబాద్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెరమెరి మండలం కు చెందిన సర్పంచులు పాల్గొని పూలమాలలతో సత్కరించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందిస్తూ సర్పంచులు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అంశాల్లో సమగ్రంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా సేవలు అందిస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ కూడా పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని అభినందనలు తెలియజేశారు.



# వెంగ్వాపేటలో వైభవంగా ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

**నేత్రానందంగా జరిగిన గంగమ్మ, శివయ్యల కళ్యాణం**

**శివనామస్మరణతో పులకించిన భక్తజనం**

**వేదమంత్రాలతో మార్మోగిన గ్రామవీధులు.**

**ఉదయమే శివునికి అన్నపూజ , భక్తులకు అన్నప్రసాదం.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 16 ,( ప్రజాజ్యోతి ) :** నిర్మల్ జిల్లా వెంగాపేట్ గ్రామంలోని గంగమ్మ సహిత రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు ఈ ఉత్సవాలలో వేద పండితులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ నల్దగా వెంకట రమణా చార్యులు స్వామివారికి పంచామృతములతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు అభిషేకంలో భస్మాభిషేకం క్షీరాభిషేకం పలరసాభిషేకం వివిధ అభిషేకాలు రాజరాజేశ్వర స్వామికి నిర్వహించి అనంతరం స్వామివారికి బిల్వార్చన అష్టోత్తర శతనామార్చన చేసి పలనివేదన గావించి హారతి మంత్రపుష్పాన్ని నిర్వహించి పరమేశ్వరుని దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు రోజంతా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకము చేసి తరించిపోయారు సాయంత్రము 7 గంటలకు భక్తుల మధ్య వేదమంత్రోచ్చారణములతో పార్వతీ సహిత రాజరాజేశ్వర స్వామి వారికి కళ్యాణం నిర్వహించి అనంతరము స్వామివారి గ్రామంలోని వీధులలో భాజా భజంత్రీలతో గంగమ్మ సమేత రాజరాజేశ్వర స్వామి వారిని ఊరేగించారు. ఈ ఊరేగింపు లో గంగపుత్ర సంఘ యువతులు మహదేవుని పాటలతో చేసిన నృత్యాలు అందరినీ భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గాడి నాగభూషణ్ మాట్లాడుతూ అర్ధరాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ సందర్భంగా నిషికాల పూజ వైభవంగా నిర్వహించామని తెలిపారు ,ఈరోజు ఉదయాత్పూర్వమే 5గంటలకు స్వామివారికి అన్న పూజ హారతి మంత్రపుష్పం చేసి భక్తులందరికీ విశేష అన్నదానాన్ని చేసినామని నాగభూషణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు విశేషంగా పాల్గొన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చక్కటి ఏర్పాట్లు చేశారు.

# పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శా తం ఉత్తమ ఫలితాలు సాధిం చడమే లక్ష్యంగా కృషి చేయా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీ క్షించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ పదో తరగ తి విద్యార్థులకు ప్రత్యేక తరగ తులను నిర్వహించాలని, వి ద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత ను దృష్టిలో ఉంచుకుని, వారి కి ప్రోటీన్ లతో కూడిన పౌష్టి కా హారాన్ని (స్నాక్స్) అందిం చాలని ఆదేశించారు. వార్షిక పరీక్షలు ముగిసే వరకు విద్యా ర్థులు 100 శాతం హాజరయ్యే లా చూడాలని, ముఖ్యంగా ఉ దయం వేళల్లో విద్యార్థులు స మయానికి పాఠశాలకు వచ్చే లా ఎం.ఈ.ఓ లు పర్యవేక్షిం చాలని సూచించారు. ఫిబ్రవరి 18 నుండి జరగాల్సిన ప్రీ-ఫైన ల్ పరీక్షలు షెడ్యూల్ ప్రకా రం యథావిధిగా జరుగుతాయని, ఉపాధ్యాయులందరూ దీనికి సిద్ధంగా ఉండాలని స్ప ష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకు స్థాని కంగా ఉన్నత స్థాయికి చేరుకు న్న వ్యక్తులతో మోటివేషన్ క్లాసులు నిర్వహి ంచనున్నట్లుతె లిపారు. గత ఏడాది తరహా లోనే విద్యార్థులు త్వరగా నిద్ర లేచి చదువుకునేలా ఉపాధ్యా యులు 'వేకప్ కాల్స్' ద్వారా వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే, ప్రీ- మె ట్రిక్ స్కాలర్‌షిప్స్ కోసం ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థు లందరూ 100 శాతం దరఖా స్తు చేసుకునేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదే శించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, డి.సి.బి సెక్రటరీ గజేందర్, ఏ.ఎం ఓ అజయ్, ఆయా పాఠ శాలల హెడ్ మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, పాల్గొన్నారు.



# మహిళా సంఘుల భవనము ను అధికారులతో కలిసి భూమి పూజ చేసిన భూపాలపట్నం గ్రామ సర్పంచ్ కుర్వేత రాజారాం

**ఫిబ్రవరి 16, సిర్పూర్(టి) నియోజకవర్గంబిప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీ నందు మహిళా సంఘ భవన నిర్మాణం కొరకు ఎంపీడీఓ పి. సత్యనారాయణ, ఏపీఎం మహేష్ లతో కలిసి నిర్మాణ స్థలంలో మొగ్గుపోసి భూమి పూజ చేసిన భూపాలపట్నం సర్పంచ్ కొర్వేత రాజారాం అనంతరం అధికారు లతో కలిసి మాట్లాడుతూ... 10 లక్షల వ్యయంతో కూడిన ఎస్.హెచ్.జి. భవన నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ, ప్రవీణ్, ఎస్ హెచ్ డి సభ్యులు జాగరి శోభ, నూకల మంగ, మాడావి పద్మ, కళావతి, జాగరీ రమేష్, భూరం భాస్కర్, శ్రీనివాస్ వివోలు పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబం నుండి చైర్మన్ స్థాయికి ఏదిగినా బహుజన బిడ్డ మెంగ్రే ఆకాష్

- **బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్**

**వాంకిడి పీబ్రవరి 16(ప్రజాజ్యోతి ):** బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడకు ప్రణయ్ శిశ్యరికంలో విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగి అనేక విద్యరంగా యువజన సమస్యలపై పోరాడి ప్రజా నాయకుడిగా ఎదిగి నేడు మొట్టమొదటి ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో చైర్మన్గా ఎన్నికైన బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు అసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ ఆకాష్ కి బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రణయ్ కుమార్ ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మెంగ్రే ఆకాష్ మాట్లాడుతూ ఈరోజు చైర్మన్గా ఎన్నికకు నాకు సహకరించిన ఔటర్ మహాశయులకు టిఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ గారికి బిఆర్ఎస్ కౌన్సిలర్ లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలియజేశారు బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ కౌన్సిలర్ ఎన్నికకు మరియు మున్సిపల్ ఎన్నికకు తన సక్తు సహాయ శక్తుల కృషి చేసి ఆవిడపు ప్రణయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ సంఘ భవనము, ఫుడ్ గ్రైన్ గోదామును అధికారుల తో కలిసి భూమి పూజ చేసిన సర్పంచ్ ఓడ్డెట్టి నాగమణి

**ఫిబ్రవరి 16, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ నందు గ్రామ సంఘ భవనము అదే విధంగా ఫుడ్ గ్రైన్ గోదామును మండల తహసీల్దార్ రహీమ్ ఉద్దీన్,ఎంపీడీఓ సత్యనారా యణ, ఏపీఎం మహేష్ పంచాయతీ సెక్రటరీ తిరుపతి లతో కలిసి భూమి పూజ చేసిన సిర్పూర్(టి)మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఓడ్డెటి నాగమణి భూమి పూజ చేశారు. అనంతరం సర్పంచ్, అధికారులు మాట్లాడుతూ.. ఈ భవనాలను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ రెండు భవనాల విలువ 40 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్డేటి నానయ్య, ఆర్ఐ ప్రవీణ్, మండల సమైక్య అధ్యక్షురాలు గంట రాజేశ్వరి, సీసీలు రాజు, గోవింద్,నాగరాణి, ఎస్.హెచ్.జి సభ్యులు పాల్గొన్నారు.



# భైంసా మున్సిపల్ పీఠంపై స్వతంత్ర అభ్యర్థి

**మున్సిపల్ చైర్మన్ గా తుమ్మల దత్తు**

**వైస్ చైర్మన్ గా బిబీ కుతుజా ఇద్రిస్ సిద్ధికి**

**బాసర ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):** భైంసా మున్సిపల్ చైర్మన్ గా తుమ్మల దత్తు( స్వతంత్ర), వైస్ చైర్మన్ గా బీబీ కుతుజా ఇదర్సి సిద్ధికి ఎన్నిక, బిజెపితో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు. ఆరుగురు బిజెపి, ఏడుగురు స్వతంత్రులు, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్గా ఎమ్మెల్యే ఓటు వేయడంతో మొత్తం 15 మంది సభ్యుల మద్దతు లభించింది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కు మార్గం సుగమమైంది. ముందస్తుగా ఎన్నికల అధికారి ఎన్నికైన కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభించారు. చైర్మన్ కు 14 మంది సభ్యులతోపాటు ఎక్స్ అఫిషియో సభ్యుడు గా ఉన్న ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. వైస్ చైర్మన్కు సైతం 14 మంది సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే మద్దతు పలకడంతో ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను మొత్తం వీడియోగ్రఫీ చేశారు. పారదర్శకంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎంఐఎం కు చెందిన 12 మంది సభ్యులకు గాను జాబిర్ గైర్హాజరయ్యారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడంలో అధికార యంత్రాంగం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది. మున్సిపల్ సభ్యుల అనుచరులు భారీ సంఖ్యలో తరలి రావడంతో చుట్టుపక్కల ప్రాంతాలు కిక్కిరేసిపోయాయి. స్వతంత్ర అభ్యర్థులే చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను సాధించారు.

**కాంగ్రెస్ మద్దతు స్వతంత్ర అభ్యర్థికి....**

భైంసా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఒక్కొక్క సభ్యుడు ఓటు ఎంతో కీలకంగా మారింది. 26 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలోనే గెలుపొందింది. బిజెపి-06, స్వతంత్రులు -07, ఎంఐఎం -12, కాంగ్రెస్ ఒక్క స్థానాన్ని సాధించింది. దీంతో చివరి వరకు మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ఇరుపార్టీలు తీవ్రంగా ప్రయత్నించారు. పీఠాన్ని ఆశించిన స్వతంత్ర అభ్యర్థి



ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నారాయణరావు పటేల్ ను కలిసి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

**భైంసా హిందూ ముస్లిం భాయ్ భాయ్ తో మార్మోగింది....**

భైంసా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చైర్మన్ గా తుమ్మల దత్తు, వైస్ చైర్మన్ బీబీకుతిజ సిద్ధికి ఇద్రిస్ ఎన్నికయ్యారు. దీంతో మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతం హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదంతో మారుమోగింది. ఇకపై భైంసా కమ్యూనల్ ప్రాంతం కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అందరూ కలిసి ఉండాలని వైస్ చైర్మన్ అన్నారు. ఇది జనతా సర్కారని పేర్కొన్నారు. భైంసా ఐక్యతకు నిదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**భైంసా అభివృద్ధికి కృషి చేస్తా**

భైంసా అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని చైర్మన్ తుమ్మల దత్తు అన్నారు. చైర్మన్గా ఎన్నికైన తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆకాంక్షకు అనుగుణంగా ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# పశుపతినాథ్ దర్శనానికి పోటెత్తిన భక్తులు

**భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**బాసర ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ) :** ముధోల్ మండలకేంద్రమైన ముధోల్లో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులు పాటు జరిగిన జాతర ఉత్సవాలు ముగిశాయి. శ్రీ పశుపతినాథునికి ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అన్నపూజ నిర్వహించారు. ఆలయంలో హర హర శంభో శంకర అనే నామస్మరణతో మార్మోగిపోయాయి. భక్తులు నియమనిష్టలతో ఉపవాస దీక్షలను చేపట్టారు. జాతర సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద స్వీకారానికి దాదాపు పదివేల మంది వరకు భ క్తులు వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను శుభ్రం చేయించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. మహిళలు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతం గా ప్రత్యేక పూజలు నిర్వహించి మొ క్కలు తీర్చుకున్నారు. జాతర ఉత్సవా లను పురస్కరించుకొని భక్తుల సందడి నెలకొంది. ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ఆట వస్తువులు తినుబండారాల దుకాణాలు వెలిశాయి. దీంతో చిన్నారులు మహిళలు వస్తువులు కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై బిట్ల పెర్సిస్ గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.





# నేరడిగొండ క్యాంపు కార్యాలయం లో (కౌన్సిలర్లు) - జిల్లా నాయకులతో అశ్విన్ రెడ్డి

**డీసీసీ నరేష్ జాదవ్ - కంది శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి చర్చలు సఫలం చేసిన - ఎలేటి**

**నేరడిగొండ ఫిబ్రవరి 16 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ క్యాంపు కార్యాలయం లో కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులతో ఆదిలాబాద్ జిల్లా మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకోవడం వెనుక అందరి నాయకుల సమిష్టి కృషి ఉందని భవిష్యత్ లో ఇలానే అందరు కలిసి కట్టుగా పార్టీ కోసం కష్టపడతామని వచ్చే ప్రతి ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి ధీమా వ్యక్తం చేసారు.నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన బండారు సతీష్ అనూష కి శుభాకాంక్షలు తెలియచేసారు.

# శ్రీపశుపతినాథ్ ఆలయానికి ఎల్ఈడి అందజేత



**బాసర, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశు పతినాథ్ శివాలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాత్రికేయులు రామారావు- దివ్య దంపతులు తనవంతుగా ఎల్ఈడిని బిడిసి అధ్యక్షుడు విఠల్ కు అందజేశారు. సిసి కెమెరాల నిర్వహణ కోసం గ్రామ అభివృద్ధికి అందజేసినట్లు పేర్కొన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన వంతు బాధ్యతగా ఆలయానికి ఎల్ఈడి అందజేసిన రామారావు దివ్య దంపతులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్, బిడిసి కోశాధికారి జిందంవార్ వెంకటేష్, దశరథ్, అర్చకులు ప్రణీత్ మహరాజ్, స్థానికులు నగేష్, శంకర్, గంగాధర్, శివదాస్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 16 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ మున్సిపల్ చైర్పర్సన్గా బాధ్యతలు స్వీకరించిన అప్పాల కావ్య, వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన అప్పాల గణేష్ చక్రవర్తి సోమవారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు పూలమొక్కను అందజేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన వారికి కలెక్టర్ వారిని శాలువా, జ్ఞాపికతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ, పట్టణ సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు.కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరగనున్న పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ సారి విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమైనప్పటికీ, 9:05 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. అదనంగా 9 మంది సీఎస్ఓలను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత మధ్య రవాణా చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, డిజిటల్ గడియారాలు, మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు అధికారులు, సిబ్బందికీ వర్తిస్తాయని తెలిపారు. పరీక్షల సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్లతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షలు ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గణేష్ జాదవ్ తో పాటు ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులపై ఆర్థిక భారం ఎక్కడ లేని రూల్స్ ఇచ్చోడ మహాత్మ జ్యోతిబా పూలే గురుకులంలో ప్రిన్సిపాల్ ను తక్షణమే విధులనుంచి తొలగించాలి

**తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తూరి ప్రవీణ్ కుమార్**

**ఇచ్చోడ ఫిబ్రవరి 16,( ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎక్కడ లేని విధంగా రూల్స్ పెడుతూ పేద విద్యార్థులపై ఆర్థిక భారం పెడుతున్నారని తక్షణమే ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రిన్సిపాల్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలి టీజీ పీవీ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ ఎక్కడా లేని విధంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులపై అన్యాయమైన, మానవత్వం లేని నిబంధనలను అమలు చేస్తూ పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీ పివి) తీవ్రంగా ఖండిస్తోంది. పిల్లలు కొద్దిగా ఆలస్యంగా వస్తే బలవంతంగా రూ.100 ఫైన్ విధించి వసూలు చేయడం, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మీ తనిఖీలు ఎక్కడ పోయాయి అదిలాబాద్ జిల్లా కేంద్రంగా ఉండాల్సిన మీరు ఎక్కడ ఉంటున్నారు మీకు చేతకాకపోతే రాజీనామా చేయండి ఎవరైనా నిరుద్యోగులకు ఇవ్వచ్చు అలవెన్స్ దొంగ బిల్లులు పెట్టుకొని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఆర్ సిఒ ను కూడా విధులు నుంచి తొలగించాలి. ఫేర్‌వెల్ పార్టీ పేరుతో 9వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల నుంచి 1000 డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం, తల్లిదండ్రులతో మాట్లాడితే "మీ ఇష్టం ఇస్తే ఇవ్వండి, బలవంతం లేదు" అని చెప్పి, పిల్లలతో మాత్రం "ఎలా అయినా డబ్బులు తెచ్చి పంపించండి" అంటూ ఒత్తిడి తెస్తున్నారని బాధిత తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇప్పటికే చాలా మంది తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని గడుపుతున్న పరిస్థితిలో, ఈ విధమైన డబ్బుల వసూళ్లు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయి. చదువుపై దృష్టి పెట్టాల్సిన విద్యార్థులు భయం, అవమానం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అర్హత లేని ఫేక్ సర్టిఫికెట్లతో పనిచేస్తున్న కొంతమంది టీచర్ల కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని టీజీవిపి అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. వెంటనే అలాంటి టీచర్లను తొలగించి, అనుభవం కలిగిన, వెల్ క్వాలిఫైడ్ టీచర్లను నియమించాలి అని డిమాండ్ చేస్తోంది. ఈ విషయంపై విద్యార్థి ఉద్యమంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకత్వం తక్షణమే చొరవ తీసుకొని ప్రెస్ మీట్ నిర్వహించి, పేద విద్యార్థుల పక్షాన నిలబడి స్పష్టమైన చర్యలు ప్రకటించాలని టీజీవిపి కోరుతోంది.

**ఇది చిన్న విషయం కాదు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే వ్యవహారం.**

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పూర్తి స్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని టీజీ విపి డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ నియోజకవర్గ కన్వీనర్ సతీష్ నిర్మల్ నియోజకవర్గ కన్వీనర్ గణేష్ ఖానాపూర్ నియోజకవర్గ ప్రభాస్ బోథ్ ఇన్చార్జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## భైంసా హిందూ ముస్లిం భాయ్ భాయ్ తో మార్మోగింది

**బాసర ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** భైంసా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చైర్మన్ గా తుమ్మల దత్తు, వైస్ చైర్మన్ బీబీకుతీజ సిద్దికి ఇద్రిస్ ఎన్నికయ్యారు. దీంతో మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతం హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదంతో మారుమోగింది. ఇకపై భైంసా కమ్యూనల్ ప్రాంతం కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అందరూ కలిసి ఉండాలని వైస్ చైర్మన్ అన్నారు. ఇది జనతా సర్కారని పేర్కొన్నారు. భైంసా ఐక్యతకు నిదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మున్సిపల్ చేర్మెన్ ను సన్మానించిన నాయకులు



**సారంగాపూర్, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** నిర్మల్ మున్సిపల్ చేర్మెన్ అప్పాలా కావ్య,వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సారంగాపూర్ మండల నాయకులు వారికి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**సారంగాపూర్, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** సాంఘిక సంక్షేమ గురుకుల జామ్ పాఠశాలలో పదవ తరగతి 12వ తరగతి పెవరెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 12వ తరగతి విద్యార్థినిలకు 9వ తరగతి, పదకొండవ తరగతి విద్యార్థినిలు పేవరెల్ పార్టీ ఇచ్చారు. విద్యార్థినిలు వారి యొక్క అనుభవాలను గుర్తు చేసుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ బాగా చదుకొని జీవితంలో మంచి స్థాయిలో ఉండాలని అన్నారు. కళాశాల బృందం విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలిపారు.



## చించోలి బి ప్రధానోపాధ్యాయులు ఏ.మునిందర్ రాజు SCERT తెలంగాణ గణిత సెమినార్ కు ఎంపిక



**సారంగాపూర్, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** జెనరేటివ్ ద్వారా అభ్యాస వేదిక అనే వెబ్సైట్ తయారుచేసి పాఠశాల విద్యార్థుల కు సులభంగా అర్థం అయ్యే భావనలతో గణితం మోడల్స్ తో పాటు విద్యార్థుల కోసం తయారు చేసిన అభ్యాస దీపిక లకు గణితం లోనే కాకుండా, జీవ శాస్త్రం మొదలైన విషయాలకు కూడా విద్యార్థులు టచ్ చేస్తే జవాబులు వచ్చే విధంగా రూపొందించినందుకు గాను రాజుజు= తెలంగాణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చించోలి (బి) ప్రధానోపాధ్యాయులు ఏ.మునిందర్ రాజు ను గణిత సెమినార్ కు ఎంపిక చేసింది. “గణితం ద్వారా పైతోన్ నేర్చుకోవచ్చు” అనే అంశం పైన పరిశోధనా, వ్యాసం రాసి గత సంవత్సరం రాజుజు=, తెలంగాణ నిర్వహించిన గణిత సెమినార్ కు కూడా ఎంపికయ్యారు. వరుసగా రెండవ సారి సెమినార్ కు ఎంపికైనందుకు ఆనందాన్ని వ్యక్త పరుస్తూ మునిందర్ రాజు విద్యార్థుల కోసం అన్ని పాఠాలలో అనేక మోడల్స్ తయారు చేయడానికి తాను ప్రయత్నం చేస్తున్నానని ఇవి ఉపాధ్యాయులకు టీచింగ్ మోడల్స్ గా ఉపయోగ పడతాయని చెప్పారు. గణిత సెమినార్ కు వీరు19 వ తేదీన స్కీర్ట్ , తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే సెమినార్ కు హాజరు కావలసి ఉంటుంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న,మండల విద్యాధికారి బి. మహేందర్, చించోలి బి గ్రామ సర్పంచ్ వన్నెల సాయన్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఇటీవల ప్రధానో పాధ్యాయులుగా ప్రమోషన్ పొంది, సాంకేతిక అంశాల పైన పట్టు ఉన్న మునిందర్ రాజు గతంలో బోథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అదిలాబాద్ జిల్లాలో పనిచేస్తూ కోవిడ్ సమయంలో యూట్యూబ్ మాథ్స్ ఛానల్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఆన్లైన్ పాఠ్యాంశాలు అందించారు. ఈ పాఠ్యాంశాలు మునిందర్ యూట్యూబ్ ఛానల్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థులు ఉపయోగించుకున్నారు. ఛానల్ ఇప్పటికీ యూట్యూబ్ లో ఉంది. జూమ్ తరగతుల ద్వారా విద్యార్థులకు జియోగేబ్రా , రోబో కంపాస్ మొదలైన ఆన్లైన్ టూల్స్ ఉపయోగిస్తూ విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడం వీరి ప్రత్యేకత. అవసరమైన సందర్భంలో కాంప్లెక్స్ సమావేశాలలో ఉపాధ్యాయులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందిస్తూ ఉంటారు. కరోనా పాండమిక్ లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఉపయోగపడేలా పాఠ్యాంశాలు తయారు చేసినందుకు స్కీర్ట్ తెలంగాణ రూపొందించిన కృత్య పత్రాలు మునిందర్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు గాను 2020 డిసెంబర్ 22 న గణిత దినోత్సవ సందర్భంగా అదిలాబాద్ జిల్లా ఉత్తమ గణిత ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. కోవిడ్ నేపథ్యం లో గణిత శాస్త్ర బోధనా మెళకువలు అనే వ్యాసాలు రాసి టీచ్ మింట్ అనే అప్ ద్వారా మరియు జూమ్ అప్ ద్వారా కరోనా కాలంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు ఉపయోగపడే ఆన్లైన్ డిజిటల్ క్లాస్సేస్ నిర్వహించినందుకు 2021 సెప్టెంబర్ 5 వ తేదీన ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి సిక్తా పట్నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి డా.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డు అందుకున్నారు. వీరు తయారు చేసిన “అభ్యాస వేదిక“ లో గత నెలలో ఉపాధ్యాయుల కోసం అన్ని సబ్జెక్ట్స్ లో టెట్ మెటీరియల్, మాక్ టెస్ట్ లు అందించి ఎంతోమంది ఉపాధ్యాయులకు సహకరించారు. గూగుల్ ఎనాలిటిక్స్ రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలోని పలు జిల్లాల ఉపాధ్యాయులు దాదాపు 3800 మంది ఉపాధ్యాయులు టెట్ మెటీరియల్ ఉపయోగించుకున్నారు. సాఫ్ట్వేర్ కోర్సు ల పైన కొంత అవగాహన ఉండటం, చాట్ జిపిటి, జెమినై లాంటి ాావీం, జెనరేటివ్ వల్లనే ఇదంతా సాధ్యమైందని మునిందర్ రాజు తెలిపారు.

## మహాదేవుని పూజలో పాల్గొన్న ఆడే గజేందర్



**నేరడిగొండ ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి):** బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ మండలంలోని వడూర్ గ్రామంలో గల మహాదేవుని ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మహాశివరాత్రి పర్వదినం రోజున మహాదేవుని ఆలయాన్ని దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. ఇందులో గ్రామ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన చించోలి రాయల్ కింగ్స్ టీం



**సారంగాపూర్, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని మలక్ చించోలి గ్రామంలో నిర్వహించిన సీసీయల్ 3 లో 8 జట్లు పాల్గొనగా విజేత గా షేక్ రహీం కెప్టెన్ వ్యవహరించిన చించోలి రాయల్ కింగ్స్ జట్టు విజేత గా నిలిచింది.చివర వరకు ఉత్కంఠ గా కొనసాగిన మ్యాచ్ లో చించోలి రాయల్ కింగ్స్ విజేతగా నిలిచి మొదటి బహుమతిని దక్కించుకున్నారు.కొత్తూరు కార్తీక్ కెప్టెన్ గా వ్యవహరించిన మల్లన్న రైజర్స్ జట్టు కు రెండవ బహుమతి,షేక్ కైసర్ కెప్టెన్ గా వ్యవహరించిన మల్లన్న విన్నర్స్ జట్టు తృతీయ బహుమతిని గెలుచు కున్నారు. విజేతగా నిలిచిన జట్లను క్రీడా అభిమానులు,గ్రామస్తులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయిలోనూ క్రీడాకారులు జిల్లా పేరు నిలబెట్టాలి



**ఆదిలాబాద్ బ్యూరో , ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆదిలాబాద్ జిల్లా పేరును గర్వంగా నిలబెట్టాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రా జర్షి షా జిల్లా క్రీడాకారులను ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా కేంద్రంలో ని ర్వహించిన కార్యక్రమంలో సి డబ్లు ఎస్ ఎన్ (ప్రత్యేక అవ సరాలున్న విద్యార్థులు) రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు బయ లు దేరుతున్న విద్యార్థులను జెండా ఊపి బస్సును ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు శు భా కాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కన బరిచి ఆదిలాబాద్ జిల్లా పేరు ను గర్వంగా నిలబెట్టాలని ఆ కాంక్షించారు. క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, క్రీడాస్ఫూర్తితో పోటీ ల్లో పాల్గొని విజయం సాధిం చాలని విద్యార్థులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు రఘు రమణ, షుజాత్ ఖాన్, రాజ కుమార్, జిల్లా విద్యాశాఖ అ ధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వప్నం సాకారమైన వేళ

**భైంసా బల్దియాపై కాషాయ జెండా**

**పటేల్ వ్యూహంతో మైసాలో మరోచరిత్ర**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 16 ,( ప్రజాజ్యోతి ):** సుదీర్ఘ నిరీక్షణ అనంతరం భైంసా ఓటర్ల స్వప్నం సకారమైంది.భైంసా బల్దియా పై కాషాయ జెండా పాగ పడింది. గత మూడు పర్యాయాలు భైంసా గద్దెపై ఏలిన ఓ వర్గం అగడాలకు చెక్ పెట్టింది. వ్యూహాత్మక ఎజండాతో ఎన్నికల్లో బరిలో దిగిన హిందువాహిని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఎట్టకేలకు పుర పీఠం సొంతం చేసుకున్నారు .చిన్నాచితక మనస్పర్థలు పక్కన పెట్టి లక్ష్యాన్ని చేధించారు. దశాబ్దన్నర కాలం వేచి చూసిన కాలం నూతన చరిత్రకు అంకురార్పణ చేసింది .ఎంఎల్ఏ రామారావు పటేల్ తన రాజకీయ అనుభవంతో పావులు కదిపి పుర పీఠం కైవసంలో తన వంతు పాత్ర సమర్థవంతంగా పోషించారు.ఇప్పుడు అందరి నోటా ఆనందమే వ్యక్తమవుతోంది .రానున్న రోజుల్లో దర్మపాలనతో అభివృద్ధికి పెద్దపీఠ వేయాలని ఆకాంక్షిస్తున్నారు.



## శివాలయంలో శివరాత్రి ఉత్సాహం

**జెండా ఆవిష్కరించిన భక్తులు**

**నేరడిగొండ ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని కుమారి గాజిలి పరిసర ప్రాంతాల్లో వెలిసిన అతి పురాతన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తి వాతావరణం నెలకొంది. వేకువజామున నుంచే భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అభిషేకాలు, రుద్రపాఠాలు, రాత్రి జాగరణతో ఆలయం మార్మోగింది. శివరాత్రి పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ప్రత్యేకంగా, గ్రామ యువకులు స్వచ్ఛందంగా ఆటోలు ఏర్పాటు చేసి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను ఆలయానికి తరలించడం విశేషం. వారి ఈ సేవా స్ఫూర్తి గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది. యువత చూపిన ఈ చొరవ భక్తుల్లో మరింత ఆనందాన్ని నింపింది. ఇందులో గ్రామ ప్రజలు చిన్నలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రసవత్తరంగా బల్దియా రాజ కీయం

చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక అనంతరం ఆదిలాబాద్ ఎం పీ గోడం నగేష్, ఎమ్మెల్యే పా యల్ శంకర్ లు మీడియా తో మాట్లాడుతూ మజ్లీస్ పార్టీ ఆ డిన నాటకంలో కాంగ్రెస్, బి ఆ ర్ఎస్ ఒకటై ప్ర జాస్వామ్యా న్ని కూని చేశారని ఆ రోపించా రు. ఎంపీ ఎమ్మెల్యే గా బిజెపి ఉండడం వల్ల ఆదిలాబాద్ అభివృద్ధి వేగంగా పరువులు ఎత్తడంతో దానిని జీర్ణించు కోలేని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చైర్మన్ సీటు కోసం అడ్డు తగిలాయని ఆరోపిం చారు. వేగంగా జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడం కో సం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు ఒకట య్యాయని పేర్కొ న్నారు. మాజీ మంత్రి జోగు రామన్న ఇకనుండి తన పేరు రఫీకొద్దిన్ గా పెట్టుకోవాలని, కంది శ్రీనివాసరెడ్డి సిరాజ్ ఒ ద్దిన్ గా మార్చుకోవాలని విమ ర్శించారు. ఆదిలాబాద్ లో తమ పార్టీ అనైతికంగా ఓడి నా ధర్మమే గెలిచిందని, పార్టీ సిద్ధాంతాలకు లోబడి మున్సి పల్ ఎన్నికలు నిర్వహించామ ని పేర్కొన్నారు. అయినప్పటి కీ అభివృద్ధిని ఆపేది లేదని అదిలాబాద్ ను అన్ని రంగా ల్లో అభివృద్ధి పరిచేందుకు సి ద్ధంగా ఉన్నామని మరింత అ భివృద్ధి దిశగా పరుగులెత్తిస్తా మని పేర్కొన్నారు.

### నిర్మల్ మున్సిపల్ పీఠంపై ఇద్ద రు దంపతులే

నిర్మల్ మున్సిపాలిటీలో కాంగ్రె స్ స్పష్టమైన మెజార్టీ ఉండ డంతో చైర్మన్ అభ్యర్థిగా కావే టి కావ్య, వైస్ చైర్మన్ గా ఆమె భర్త అప్పాల గణేష్ చక్రవర్తి ఎ న్నికయ్యారు. ఎం ఐ ఎం పార్టీ సభ్యులు కూడా మద్దతు పలి కారు.

### భైంసా లో ఎంఐఎం కంచు కో టకు బీటలు

### బిజెపి రెబల్ అభ్యర్థి తూము ల దత్తాత్రేయ చైర్మన్ గా ఎన్ని క

గత మూడు దశాబ్దాలుగా నిర్మల్ జిల్లా బైంసా మున్సిపాలి టీలో తిరుగులేని ఆధిపత్యం చాటుకుంటున్న ఎంఐఎం పార్టీకి బీటలు వారాయి. సో మవారం స్వతంత్ర అభ్యర్థులు ఆ పార్టీకి షాకిచ్చారు. మొత్తం 26 స్థానాలకు గాను 12 సీట్ల తో ఎంఐఎం అతిపెద్ద పార్టీగా అవతరించగా 7 గురు ఇండి పెండెంట్లు గెలవడం 5 స్థానా ల్లో గెలిచిన బిజెపి మద్దతు ఇ వ్వడంతో బిజెపి రెబల్స్ అభ్యర్థి తూముల దత్తాత్రి చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఒకే ఒక్క స్థా నంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వతంత్ర అభ్యర్థికి మ ద్దతు ఇవ్వడంతో ఎంఐఎం పార్టీకి షాక్ తగిలింది.

### మంచిర్యాల తొలి మేయర్ గా ధరణి మధుకర్

మంచిర్యాల తొలి కార్పొరేషన్ పీఠంపై కాంగ్రెస్ అభ్యర్థి ధరణి మధుకర్, వైస్ మేయర్గా అదే పార్టీ నుండి రమ్య ఎన్నిక య్యారు. అక్కడ కాంగ్రెస్ కు స్పష్టమైన మెజార్టీ ఉండడం తో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన ఆధిపత్యాన్ని చాటు కున్నారు.

### లక్షెట్టిపేట చైర్మన్ పీఠం కాంగ్రె స్ కైవసం

లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్గా దొంత అంజలి, వైస్ చైర్మన్గా ఏంరాజేశ్వర్ ఎన్ని కయ్యారు. ఇక్కడ స్పష్టమైన మెజార్టీ ఉండటంతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది.

### ఆసిఫాబాద్ లో రెపరెప లాడి న గులాబీ జెండా

ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మ న్ పీఠంపై ఉత్కంఠ నెలకొనగా అక్కడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కో వలక్ష్మి ఎక్స్ అఫీషియో ఓటు తో గులాబీ పార్టీ చైర్మన్ పీఠా న్ని కైవసం చేసుకుంది.మొత్తం 20 మంది సభ్యులు ఉన్న ఆ సిఫాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ 9, కాంగ్రెస్ పార్టీ 7 స్థానాలు గె లుచుకోగా 4 గురు ఇండి పెం డెంట్లు నిర్ణయాత్మక పాత్ర పో షించారు. చైర్మన్గా ఆకాష్, వైస్ చైర్మన్గా హైమద్ ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నిక య్యారు.

### బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ గా దావస్వాతి ఎన్నిక

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్గా కాంగ్రెస్ ప్రతిపాదించిన అభ్యర్థి దావ స్వాతి, వైస్ చైర్మన్గా అదే పార్టీకి చెందిన శెట్టి సత్యనారాయణ ఎన్నికయ్యా రు.

### మూడు మున్సిపాలిటీలలో ఎన్నికలు వాయిదా

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్యాతన్ పల్లి, ఖానాపూర్, సి ర్పూర్ కాగజ్ నగర్ లో అత్య వసర సమావేశానికి తగినంత సభ్యులు కోరమ్ లేక ఎన్నిక లు వాయిదా పడ్డాయి. చైర్మన్ ఎన్నిక వివిధ పార్టీల మధ్య చర్చలు కొలిక్కి రాకపోవడం తో క్యాంపుల నుండి సభ్యులు హాజరు కాలేకపోయారు. త్వ రలోనే తేదీ ప్రకటించి ఎన్నికల నిర్వహిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సందర్భంగా జిల్లా ఎస్పీలు ఆధ్వర్యంలో గట్టి బంధోబస్తూ ఏర్పాటు చేశారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ అవరణ లో సంబురాలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** బీజేపీ మతతత్వ విధానానికి వ్యతిరేకంగా కలిసివచ్చిన పా ర్టీలు స్వతంత్రులతో కలిసి మున్సిపల్ పీఠాన్ని హస్తగతం చేసుకోవడం ఆనందంగా ఉం దని డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, అసెంబ్లీ ఇంచార్జి కం ది శ్రీనివాస రెడ్డి అన్నారు. సో మవారం పట్టణంలోని ప్రజా సేవాభవన్ ఆవరణలో కాంగ్రె స్ శ్రేణులతో కలిసి బాణసం చా కాల్చి సంబరాలు నిర్వ హించారు. ఒకరికొకరు మితా యిలు తినిపించుకున్నారు. అబినందనలు చెప్పుకున్నారు. తమతో కలిసి నడిచిన పార్టీలు బీఆర్ఎస్, ఎంఐఎమ్ స్వతంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ విధానా లకు నిరసనగా వారంతా మద్దతిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు త్వరి తగతిన పరిష్కరించాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** ప్రతీ సోమవారం ప్రజావాణికార్యక్రమంలో అందిన దరఖా స్తులపై క్షేత్రస్థాయి లో పరిశీ లించి త్వరితగతిన పరిష్కరిం చే విధంగా అధికారులు సమ న్వయంతో చర్యలు తీసుకో వాలని ఉట్నూర్ ఐటీడీఏ పి వో యువరాజ్ మార్మాట్ అ న్నారు. సోమవారం కార్యాల యం నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమంలో వివిధ సమ స్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జైనూర్ మండ లం గారింగ గూడ గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు తమ గ్రా మానికి త్రి ఫెజ్ విద్యుత్ మం జూరు కల్పించామని, ఇంద్రవె ల్లి మండలం కొలాంగూడ గ్రా మానికి చెందిన ముక్తా వ్యవ సాయం లో విద్యుత్ కనెక్షన్ అందించాలని కోరారు. గాది గూడ మండలం జరి గ్రామాని కి చెందిన జంగు ఆర్థిక సహా యం అర్జీ కోరారు. వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రై తు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సం బంధించిన సమస్యలు పరి ష్కరించాలని దరఖాస్తులు అందజేశారు.




## వృద్ధ ఆశ్రమంలో చీరలు పంపిణి చేసిన మార్కెట్ చేర్మెన్ అబ్దుల్ ఆది

**సారంగాపూర్, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుచాడి శ్రీహరి రావ్ జన్మదిన సందర్భన్ని పురస్కరించుకొని వృద్ధ ఆశ్రమంలో చీరలు, దుస్తులు పంపిణి చేసి అభిమానం చాటుకున్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక




**సారంగాపూర్, ఫిబ్రవరి 16,ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక బుధవారం సారంగాపూర్ 33/11 కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమము నిర్వహించబడు తుందని,ఈ కార్యక్రమంలో విద్యుత్ సంబంధిత సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోబడతాయని. నిర్మల్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని, సారంగాపూర్, లక్ష్మణచాంద, నిర్మల్ రూరల్ మరియు దిలావర్పూర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార ఫోరం చైర్ పర్సన్ ఎరుకల నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారని,వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కండువా కప్పి స్వాగతించిన సుదర్శన్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో అభివృద్ధి కోసం కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకోవడం సరైన దే నని ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల పార్లమెంటు ఇంచార్జి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రె డ్డి అన్నారు .అదిలాబాద్ ము న్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికై న బండారి అనూష సతీష్ లు సోమవారం నిజమాబాద్ లో ని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .వారిని ముం దుగా అభినందించి శాలువా లతో సత్కరించారు. అనంత రం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించా రు. తమది సెక్యులర్ పార్టీ అ ని ఇతర సెక్యులర్ పార్టీల మ ద్దతుతో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ లో మున్సి పల్ చైర్ పర్సన్ పీఠం దక్కిం చుకోవడం హర్షనీయమన్నా రు. ఇందుకు సహకరించిన కౌన్సిలర్లకు ఆయన ధన్య వా దాలు తెలిపారు .అలాగే ఆది లాబాద్ నేతలందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉర్దూ అకాడమీ చైర్మ న్ తాహిర్ బిన్ హందాన్, ఆది లాబాద్ డిసిసి అధ్యక్షులు నరే ష్ జాదవ్, ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి, మాజీ డిసిసి అ ధ్యక్షులు సాజిద్ ఖాన్, గంద్ర త్ సుజాత, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్ రెడ్డి ,పత్తి ముజ్జు, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# రాబరీ కేసులో ఇద్దరు నింది తులు అరెస్ట్, రిమాండ్

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** రాబర్రి కేసులో ఇద్దరు నింది తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశా మని ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు. అదిలాబాద్ పట్ట ణ మార్కెట్ యార్డ్ వద్ద జరిగిన ఈ ఘటన లో నిందితుల ను పట్టుకొని రాబరీ చేసిన సె ల్ ఫోన్, బైక్ తిరిగి స్వాధీనం చేసుకున్నామని, ప్రధాన నిం దితుడు ఇదివరకే ఇలాంటి నేరాల కేసులు నమోదయి ఉన్నాయని ఆయన పేర్కొ న్నారు.ఎ1) వసీం ఖాన్ (24) o/శే మతిన్ ఖాన్, క్రాంతి నగర్. ఎ2) అఫ్రోజ్ ఖాన్ (30) o/శే భూరీ ఖాన్, క్రాంతి నగర్ ఆదిలాబాద్ లు ఫొరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వివరించారు.ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనుక భాగంలో జరిగిన రాబరీ కేసులో ఇద్దరు నిందితుల ను అరెస్ట్ చేసి రిమాండ్కు త రలించినట్లు టూ టౌన్ ఇన్స్పె క్టర్ కె నాగరాజు తెలిపారు.ఈ ఘటనపై టూ టౌన్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొ న్నారు.గత శనివారం రాత్రి గుమ్మడి సాయికిరణ్ అనే బా ధితుడు తన విధులు ముగిం చుకుని ఇంటికి వెళ్తుండగా మార్కెట్ యార్డ్ వెనుక భాగం లో నిందితులు వసీం ఖాన్ (24), అఫ్రోజ్ ఖాన్ (30) అత న్ని అడ్డగించి డబ్బులు ఇవ్వా లని బెదిరించారు. బాధితుని వద్ద డబ్బులు లేకపోవడంతో అతని బైక్పై ఎక్కి సమీప కి రాణా షాపుకు వెళ్లి మొబైల్ ఫోన్



తాకట్టు పెట్టి సిగరెట్లు తీ సుకున్నారు. అనంతరం సిగరెట్టుతో బాధితుడిని కాల్చి గాయపరిచి బైక్పై పరార య్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేపట్టిన టూ టౌన్ పో లీసులు నిందితులను పట్టుకుని వారి వద్ద నుంచి దోపిడీ చేసిన సెల్ఫోన్, బైక్ను స్వా ధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడిపై ఇదివరకే ఇలాం టి నేరాల కేసులు నమోదై నట్లు తెలిపారు. ఇద్దరు నిం దితులను అరెస్ట్ చేసి రిమాం డ్కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు వెల్లడించారు. ఇ లాంటి నేరాలపై జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవ హరిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ సిబ్బంది క్రాంతి, కిషన్, నరేందర్ తదితరులు పాల్గొ న్నారు.



## 23 మంది కౌన్సిలర్లు ఉన్న బి జెపికి 11 కౌన్సిలర్లు ఉన్నకాం గ్రెస్ చుక్కలు చూపింది

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్ని కల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 11 సీట్లను హస్తగతం చేసు కుంది. బీజేపీ 21 వార్డు సభ్యు లను గెలిపించుకుంది.ఇక బీ జేపీ కి 1 ఎమ్మెల్యే ,1 ఎంపీ మద్దతు అధికారికంగా ఉండ గా మొత్తం బీజేపీ కి 23 మం ది అయ్యారు.అదే కాంగ్రెస్ కు కేవలం 11 మంది అభ్యర్థులు గెలవగా , ఏఐఎంఐఎం 6 గు రు, స్వతంత్ర అభ్యర్థులు 4, ఇ క బిఆర్ఎస్ పార్టీ నుండి గెలి చిన 6 గురు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడంతో వారి బలం 27 కు చేరుకుంది. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ ఈ మున్సిపల్ ఎన్నికల్లో 11 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ లు బీజేపీ పార్టీకి చుక్కలు చూపించారని ఫైర్ అయ్యా డు.చివరికి మున్సిపల్ చైర్మన్ పదవి ప్రజా ప్రభుత్వానికి ద క్కిందని జిల్లా కేంద్రంలో డిసి సి, కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో కలిసి సంబరా లు చేసుకున్నారు.

## అర్ధ రాత్రి శ్రీ మల్లికార్జున స్వా మి ఆలయాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్

**ఇచ్చోడ, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి పర్వదినం ను పురస్కరించుకుని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ఆదివారం అర్థరాత్రి ఇచ్చోడ మండలం లోని సిరిచెల్మ గ్రామంలో ఉన్న పురాతన శివాలయంలో స్వ యం భుగ వెలిసిన శ్రీ. మల్లికా ర్జున స్వామి ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శిం చుకున్నారు. మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా ఆల యాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల చేశారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరి త్ర కలిగిన ఈ శివాలయాన్ని ప్రతి ఏట దర్శించుకోవడం చా లా సంతోషంగా ఉందని అ న్నారు. బోథ్ నియోజకవర్గ ప్ర జలపై శ్రీ. మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేల ఉండాలి అని కోరుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికలను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించిన కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ నూతన వార్డు కౌ న్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించా రు. సోమవారం కలెక్టరేట్ కా ర్యాలయం నుంచి ప్రత్యక్ష వీక్ష ణ చేస్తూ అధికారులకు అవ సరమైన దిశానిర్దేశం చేశారు. ప్రమాణ స్వీకారంతో పాటు ఎన్నికల ప్రక్రియ పారదర్శకం గా, ప్రశాంతంగా సాగేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిం చారు. వెబ్కాస్టింగ్ ద్వారా జ వాబుదారీతనం మరింత పెరు గుతుందని కలెక్టర్ పేర్కొన్నా రు. నూతనంగా ఎన్నికైన ప్ర జాప్రతినిధులకు శుభాకాంక్ష లు తెలియజేసిన కలెక్టర్, వా ర్డుల సమస్యలను గుర్తించి పట్టణాభివృద్ధికి సమన్వ యంతో పని చేయాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ఐటి విభా గం అధికారులు, వెబ్కాస్టింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## టిఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ పార్టీకి అమ్ముకున్న జోగు రా మన్న

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎంతో నమ్మకం కొద్ది ప్రజలు గెలిపిస్తే ఆ సభ్యులను కాంగ్రె స్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాదత్తం చేస్తూ ఆ సభ్యులను కాంగ్రెస్ పార్టీకి అమ్ముకున్నాడని, ఎంతకు అ మ్ముకున్నారో ప్రజలకు సమా ధానం చెప్పాలని బిజెపి ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. అది లా బాద్ బల్దియాలో అతిపెద్ద పా ర్టీగా అవతరించిన బిజెపి ము న్సిపల్ చైర్ పర్సన్ పీఠం కైవ సం చేసుకుంటుందనే కుట్రతో గెలిచిన ఆరుగురు సభ్యులను నేరుగా కాంగ్రెస్ పార్టీకి అమ్ము కొని ఆ పార్టీకి మద్దతు ఇచ్చా డని, అదిలాబాద్ హిందువుల మనోభావాలను పూర్తి గా దె బ్బతీశాడని ఆరోపించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఆదిలాబాద్ ఎంపీ గూడెం నగేష్ బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## బిజెపి నాయకుల ఆశలు వ మ్ము చేసిన పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ బల్దియా ప్రజలు ఆశయాలను ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల శంకర్ వమ్ము చేశాడని ఆదిలాబాద్ మున్సి పాలిటీని కైవసం చేసుకునేది పోయి దానిని రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టాడని, చైర్మన్ పీ ఠాన్ని కాంగ్రెస్ పార్టీకి అమ్ముకు న్నాడని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జో గు రామన్న ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదిలాబాద్ లో పాయల శంకర్ కు అదిలాబా ద్ చైర్మన్ బిజెపికి రావడం ఏ మాత్రం ఇష్టం లేదని, అందు కని ప్రజలు మెజారిటీ ఇచ్చిన ప్పటికీ ఆ సీటును దక్కించుకో లేకపోయాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ ఆయనకు తాకట్టు పె ట్టే విధంగా వ్యవహరించి స భ్యులందరినీ అమ్మేశాడని ఆ రోపించారు. మొదట గెలిచిన సభ్యులందరినీ రెండు రోజుల ముందుగానే క్యాంపు తరలించిన పాయల శంకర్ ఆ క్యాంపు నుండి ఒక సభ్యుడు వెనక్కి రావడం వెనుక అంత ర్యం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. చైర్మన్ గిరి కోసం గెలిచి న సభ్యుల నుండి పెద్ద మొ త్తంలో డబ్బులు తీసుకుని వా రికి కూడా మోసం చేశాడని ఆరోపించారు. అదిలాబాద్ బల్దియాలో ఎవరిని ఎదగని వ్వకుండా ఆయన అడ్డుకుం టున్నాడని, నాయకులు, కా ర్యకర్తల ఎదుగుదలను ఓ ర్వలేకపోతున్నాడని, ము ను ముందు తమకంటే ఎత్తుకు ఎదుగుతారనే ఉద్దేశంతో ఎవ రిని కూడా పై స్థానాల్లోకి రాని వ్వడం లేదని ఆయన ఆరో పించారు. కాంగ్రెస్ పార్టీతో ఉ న్న చీకటి ఒప్పందం ఈ ము న్సిపల్ ఎన్నికలతో పాయల్ శంకర్ బాగోతం బయటపడిం దని ఆయన విమర్శించారు. అదిలాబాద్ ప్రజలు పాయల శంకర్ ను ఏమాత్రం నమ్మడం లేదని, ఇక వార్డుల్లోకి వెళితే కొడతారని ఆయన పేర్కొన్నా రు. ఎంతో నమ్మకం కొద్ది 21 మంది సభ్యులను గెలిపించిన ప్పటికీ చైర్మన్ పీఠం దక్కించు కోకుండా, స్వతంత్ర అభ్యర్థు లు ఉన్నప్పటికీ వారిని ఏమా త్రం కూడ గట్టుకోకుండా ఒక స్వతంత్ర అభ్యర్థికి కట్టబెట్టే వి ధంగా పావులు కదపడం పా యల్ శంకర్ కె చెందిందని ఆ యన విమర్శించారు.

## ఎన్నికల పరిశీలకుడు నీ సన్మానించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తైన నే పథ్యంలో సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎ న్నికల సాధారణ పరిశీలకుడు హనుమంత్ నాయక్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శాలువాతో సత్కరించి, మెమెంటోను అం దజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమి షనర్ రాజు, మెప్మా పీడీ సీవీ ఎన్ రాజు తదితరులు పాల్గొ న్నారు.

